RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 125 పేజీలు - 08 గురువారం 02 ఏప్రిల్ 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక



## ఈ వేసవిలో మండుటెండలు ఖాయం

**మూడు నెలలు ఎండలు, వడగాలులు తప్పవు**

**భారత వాతావరణశాఖ హెచ్చరిక**

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 1:** రాష్ట్రంలో ఈ వేసవి సీజన్ మొత్తం ఎండ మంట పుట్టించనుంది. ఏప్రిల్ నుంచి జూన్ వరకు పగటి ఉష్ణోగ్రతలు సగటు కంటే ఎక్కువగా నమోదుకానున్నాయని వాతావరణ వాఖ హెచ్చరించింది. రానున్న మూడు నెలలకు దేశంలో వాతావరణ పరిస్థితులు, ఎండలు, వడగాడ్పులు, వర్షాలపై భారత వాతావరణ శాఖ(ఐఎండీ) బులెటిన్ విడుదల చేసింది. వచ్చే మూడు నెలలు రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారే అవకాశం ఉంది. ఏపీతోపాటు ఒడిశా, తెలంగాణలో కొంత భాగం, పశ్చిమ బెంగాల్, బిహార్, యూపీ, ఈశాన్య రాష్టాల్లో పగటి ఉష్ణోగ్రతలు అధికంగా నమోదుకానున్నాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం లేదా అంతకంటే తక్కువగా నమోదవుతాయి. ఈ మూడు నెలల్లో ఎక్కువ రోజులు వడగాడ్పులు

మిగతా2లో...

# నేటి నుంచి భూభారతి అమలు

**● ఐదు మండలాల్లో ప్రయోగాత్మకం ● అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి**



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 1:** తెలంగాణలో భూ వివాదాలకు ప్రభుత్వం చెక్ పెట్టనుంది . ఏప్రిల్ 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి సేవలు అమలు చేయనుంది. ప్రయోగాత్మకంగా 5 మండలాల్లో పోర్టల్ ప్రారంభం కానుంది. ఖమ్మం జిల్లా కూసుమంచి, భద్రాద్రి జిల్లా అశ్వరావుపేట, రంగారెడ్డి జిల్లా ఆమన్ గల్, సంగారెడ్డి జిల్లా వట్ పల్లి,నారాయణపేట జిల్లా కోస్గి మండలాల్లో భూభారతి అమలు సేవలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు పోర్టల్ ప్రారంభంపై బుధవారం అధికారులతో మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి రివ్యూ నిర్వహించారు. భూభారతితో భూవివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ ఐదు మండలాల్లో వచ్చే ఫలితాలను బట్టి అవసరమైన మార్పులు చేసి, రెండో దశలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని చెప్పారు. ఎన్నికల హామీ మేరకు భూభారతి చట్టాన్ని తెచ్చామని, వ్యవసాయ భూముల క్రయవిక్రయాల సమయంలో సర్వే మ్యాపును జతపరిచే నిబంధనను మిగతా2లో...

## ఆరు గ్యారెంటీలపై నిలదీయండి

**బిజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రామచందర్‌రావు**




## కాంగ్రెస్ ప్రిన్స్‌కు వందోసారి కూడా ఓటమి ఖాయం: మోదీ



**తొలి అక్షరం/గువాహటి,01:** అస్సాం గత పదేళ్లుగా గణనీయమైన అభివృద్ధిని సాధించిందని, బీజేపీ సారథ్యంలోని ఎన్డీయేను మరోసారి రాష్ట్ర ప్రజలు ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారనే నమ్మకం తనకు ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. గోగముఖ్‌లో బుధవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచారసభలో ప్రధాని మాట్లాడుతూ, ప్రజల ఉత్సాహాన్ని చూస్తుంటే అభివృద్ధి, సుస్థిరతకే పట్టంకట్టనున్నట్టు చాలా స్పష్టంగా కనిపిస్తోందన్నారు.'ఈసారి ఎన్నికలు వికసిత్ భారత్ నిర్మాణానికి జరుగుతున్న ఎన్నికలు. మిగతా2లో...

## కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టు నోటీసులు





## నేడు నగరంలో హనుమాన్ శోభాయాత్ర

**- 3వేల మందితో పోలీస్ బందోబస్తు**




## కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు తీపి కబురు

- ఇక నేరుగా ఖాతాల్లో జీతాలు జమచేయనున్న ప్రభుత్వం
- వేలాది మంది ఉద్యోగులకు లబ్ధి చేకూరే అవకాశం




## రేషన్ కార్డుల తొలగింపు దుర్మార్గపు చర్య

**5లక్షలు ఇచ్చామని చెప్పి 15లక్షలు తొలగించే కుట్ర**

**ప్రభుత్వ తీఈరుపై మండిపడ్డ జాగృతి అధ్యక్షురాలు కవిత**



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 1 :** రాష్ట్రంలో పేదలను రేవంత్ రెడ్డి సర్కార్ వేధిస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. రేషన్ కార్డుల విషయంలో పేదలకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. రేషన్ కార్డుల ఏరివేత అనే దుర్మార్గపు చర్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేయాలని కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై కవిత సీరియస్ అయ్యారు. పేదలకు అన్యాయం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆగ్రహించారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేదని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని కవిత విమర్శించారు. 5 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పుకుంటూ.. మరోవైపు 15 లక్షల కార్డులు తొలగించే ప్రయత్నం జరుగుతోందని సంచలన ఆరోపణలు చేశారు. ఐటీ రిటర్న్స్ ఫైల్ చేయడం, ప్రైవేట్ ఉద్యోగాలు చేయడం వంటి కారణాలతో కార్డులు తీసేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు ఉపయోగపడే రేషన్ కార్డుల విషయంలో ఇలాంటి చర్యలు మానుకోవాలని హితవుపలికారు. కొండగట్టు చలువ పందిళ్ల ప్రమాదంపైనా కవిత స్పందించారు. పనుల్లో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు.

మిగతా2లో...

# అడుగంటుతున్న జూరాల ప్రాజెక్ట్

**ఆందోళనలో ఆయకట్టు రైతాంగం**

**కర్నాకటతో మాట్లాడనున్న మంత్రి ఉత్తమ్**



**తొలి అక్షరం/మహబూబ్‌నగర్,ఏప్రిల్ 1:** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు ప్రాణా ధారమైన జూరాల ప్రాజెక్టు ప్రస్తుతం డెడ్ స్టోరేజీకి చేరుకోవడంతో పాలమూరు రైతాంగం ఆందోళన చెందుతోంది. దీంతో సాగునీటితో పాటు, తాగునీటి కష్టాలు తప్పేలా లేవు. ఎండలు ముదురుతున్న కొద్దీ ప్రాజెక్టులో నీటి మట్టం అట్టడుగుకు పడిపోవడంతో కోయిల్ సాగర్ లిఫ్ట్ మోటార్లకు నీరు అందడం లేదు. దీని ప్రభావం కోయిల్ సాగర్ చివరి ఆయకట్టుపై తీవ్రంగా పడుతోం ది, సాగునీరు అందక చేతికి వచ్చిన పంటలు ఎండిపోయే స్థితికి చేరుకోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో కోయిల్ సాగర్ ఆయకట్టును ఆదుకోవడానికి తక్షణమే నీటిని విడుదల చేయాలని స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని , సంబంధిత మంత్రిని కోరారు.మరోవైపు, రాష్ట్రంలో నెలకొన్న ఈ సాగునీటి సంక్షోభాన్ని పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టింది. నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి జూరాలకు నీటిని విడుదల చేయించేందుకు ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగానే నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తో ఫోన్ లో మాట్లాడి, జూరాలకు కనీసం 5 టీఎంసీల నీటిని తక్షణమే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. కేవలం ఫోన్ సంప్రదింపులకే పరిమితం కాకుండా, ఈ సమస్య పరిష్కారం కోసం పాలమూరు జిల్లాకు చెందిన మంత్రులు , ఎమ్మెల్యేల బృందం మరో వారం రోజుల్లో బెంగళూ రు వెళ్లి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను నేరుగా కలవాలని నిర్ణయించుకుంది. కర్ణాటక ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నీటిని విడుదల చేస్తేనే ఎండిపోతున్న పంటలకు ప్రాణం పోసే అవకాశం ఉంటుంది.



## రెండు పంచాయితీలకు వికాస్ పురస్కారాలు

**- హర్షం వ్యక్తం చేసిన మంత్రి సీతక్క**

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 1:** గ్రామీణాభివఅద్ధి, సుస్థిర పరిపాలనలో విశిష్ట ప్రతిభ కనబరిచిన తెలంగాణ పంచాయతీలకు జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక గుర్తింపు లభి ంచింది. కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ప్రకటించిన 'దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ మిగతా2లో...

## జిఎస్టీ వసూళ్లలో 8.8శాతం వృద్ధి

**- మార్చిలో రూ.2 లక్షల కోట్ల మేర వసూళ్లు**



# ఈ వేసవిలో మండుటెండలు ఖాయం

(మొదటి పేజీ తరువాయి)

వీయనున్నాయి. ఏప్రిల్‌లో సగటున మూడు, నాలుగు రోజులు, మే, జూన్ నెలల్లో పది, అంతకంటే ఎక్కువ రోజులు వడగాడ్పులు వీస్తాయి. రాత్రి వాతావరణం కూడా వేడిగానే ఉండనుంది. దేశంలోని 95 శాతం ప్రాంతాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు సగటు కంటే ఎక్కువగా నమోదవుతాయి. ఎక్కువ రోజులు వడగాడ్పులు వీస్తాయి. ఏప్రిల్‌లో రాష్ట్రంలోని గోదావరి జిల్లాలు తప్ప మిగిలిన ప్రాంతాల్లో పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు సగటు కంటే ఎక్కువగా నమోదవుతాయి. ఇక ఏప్రిల్‌లో ఈశాన్య రాష్ట్రాలు తప్ప దేశంలోని అనేక ప్రాంతాల్లో సగటు కంటే ఎక్కువ వర్షపాతం నమోదుకానుంది. మార్చిలో సాధారణ వర్షపాతం 29.9 మిల్లీమీటర్లకుగాను 33.7 మిల్లీమీటర్లు నమోదైంది. 1901 నుంచి ఇప్పటి వరకు మార్చిలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోద వడం ఇది 32వ సారి. పసిఫిక్ మహాసముద్రంలో లానినా చివరిదశకు చేరుకుంది.

కొద్దిరోజుల్లో తటస్థ పరిస్థితులకు చేరుకునే అవకాశం ఉందని అంతర్జాతీయ మోడల్స్ వెల్లడిస్తున్నాయి. దీనికి అనుగుణంగా ఏప్రిల్ నుంచి జూన్ వరకు తటస్థ పరిస్థితులు కొనసాగుతాయని, జూన్(నైరుతి రుతుపవనాల ప్రారంభం) నుంచే ఎల్‌నినో మొదలవుతుందని ఐఎండీ అంచనా వేసింది.

# కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు తీపి కబురు

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 1 :** తెలంగాణ రాష్ట్రంలోని వేలాది మంది కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక తీపి కబురు అందించింది. గత కొన్నేళ్లుగా వేతనాల చెల్లింపులో ఎదురవుతున్న తీవ్ర జాప్యం, మధ్యవర్తుల అక్రమాలకు అడ్డుకట్ట వేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఏప్రిల్ నెల నుంచి ఈ ఉద్యోగులందరికీ నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లోనే జీతాలు జమ చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. సాధారణంగా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా వేతనాలు అందుతుంటాయి. దీనివల్ల కమిషన్ల పేరిట కొంత మొత్తం కట్ అవ్వడమే కాకుండా, నెలల తరబడి జీతాలు రాక కార్మికులు ఇబ్బందులు పడేవారు. తాజా నిర్ణయంతో మున్సిపాలిటీలు, గురుకులాలు, విద్యా సంస్థలు, ఆరోగ్య శాఖ , మైనార్టీ సంక్షేమ శాఖల్లో పనిచేసే వేలాది మందికి లబ్ధి చేకూరనుంది. నేరుగా ఖాతాల్లో జమ కావడం వల్ల పారదర్శకత పెరుగుతుంది.ప్రభుత్వ శాశ్వత ఉద్యోగులకు ప్రస్తుతం ఏ విధంగానైతే 'ఇంటిగ్రేటెడ్ ÷నాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్' ద్వారా జీతాలు అందుతున్నాయో, అదే విధానాన్ని కాంట్రాక్ట్ సిబ్బందికి కూడా వర్తింపజేస్తున్నారు. దీని కోసం ఇప్పటికే అన్ని జిల్లాల అధికారులు సిబ్బంది ఆధార్ కార్డులను వారి బ్యాంక్ ఖాతాలతో అనుసంధానం చేసే పక్రియను పూర్తి చేశారు. ఉన్నతాధికారులకు ఇందుకు సంబంధించిన డేటాను కూడా పంపడం జరిగింది. ముఖ్యంగా మున్సిపాలిటీల్లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు, టెక్నికల్ వర్కర్లు గతంలో అనేక కష్టాలు పడేవారు. స్థానిక పన్నులు వసూలైతేనే జీతాలు ఇస్తామనే నిబంధనలతో అధికారులు వారిపై ఒత్తిడి తెచ్చేవారు. నెలల తరబడి వేతనాలు ఆగిపోయేవి. దీంతో కార్మికులు తమ నిత్యవసరాల కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అప్పులపాలయ్యేవారు. ఇప్పుడు ప్రభుత్వం నేరుగా నిధులు విడుదల చేయనుండటంతో, పన్నుల వసూళ్లతో సంబంధం లేకుండా ప్రతి నెలా ఒకటో తేదీనే జీతం వచ్చే అవకాశం ఏర్పడింది.

# రేషన్ కార్డుల తొలగింపు దుర్మార్గపు చర్య

(మొదటి పేజీ తరువాయి)

కొండగట్టు అంజన్న ఆలయంలో చలువ పందిళ్లు కూలి 15 మంది గాయపడడంపై విచారం వ్యక్తం చేశారు. హనుమాన్ చిన్న జయంతి వేడుకల కోసం నాసిరకం పందిళ్లు వేయడంతోనే ప్రమాదం జరిగిందని కవిత ఆరోపించారు.

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఉత్సవాల సమయంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆగ్రహించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. గాయపడిన భక్తులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలన్నారు.

# మంత్రి పొంగులేటి అక్రమాలపై హౌజ్ కమిటీ కోరాం

**సిఐడి విచారణ జరిగితే తేలేదేమీ ఉండదు**

**కడియం ఏ పార్టీలో ఉన్నాడో తెలపాలన్నాం**

**ఇవన్నీ అడిగితే కేసులతో వేధింపులా**

**మీడియా సమావేశంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 1 :** రాష్ట్రంలో జరిగే మైనింగ్ స్కామ్‌ను హరీశ్‌రావు అసెంబ్లీలో ఆధారాలతో సహా బయటపెట్టారని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. మైనింగ్ స్కామ్ మీద హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేశామని పేర్కొన్నారు. హౌస్ కమిటీ వేయడానికి సీఎం రేవంత్ రెడ్డికి ఏం సమస్య అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో పాడి కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. దీనిపై సీఐడీ ఎంక్వైరీ వేస్తామని ప్రభుత్వం చెబుతోందని.. మంత్రి మీద సీఐడీ ఎంక్వైరీ వేస్తే న్యాయం ఎలా జరుగుతుందని ఆయన ప్రశ్నించారు. మంత్రిని సీఐడీ అధికారులు ప్రశ్నించే అవకాశం ఉంటుందా అని పాడి కౌశిక్ రెడ్డి అడిగారు. అందుకే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశామని తెలిపారు. అయితే దానం నాగేందర్; కడియం శ్రీహరితో ముఖ్యమంత్రి మాట్లాడించారని చెప్పారు. దానం నాగేందర్ నోటికొచ్చినట్లు మాట్లాడి బెదిరించారని తెలిపారు. అన్నం పెట్టిన కేసీఆర్ గురించి కడియం శ్రీహరి తప్పుగా మాట్లాడారని పాడి కౌశిక్ రెడ్డి మండిపడ్డారు. కడియం శ్రీహరికి కేసీఆర్ ఏం తక్కువ చేశారని ప్రశ్నించారు. సిట్టింగ్‌ను కాదని కడియం శ్రీహరికి కేసీఆర్ టికెట్ ఇచ్చారని గుర్తుచేశారు. అందుకే నువ్వు ఏ పార్టీలో ఉన్నావని కడియం శ్రీహరిని అడిగామని తెలిపారు. తనతోపాటు బీఆర్ఎస్ సభ్యులందరూ అడిగారని,ఇది తప్పా అని నిలదీశారు. కాంగ్రెస్ వాళ్ల దగ్గర ఎందుకు కూర్చున్నావని ప్రశ్నించాం.. అది తప్పా అని ప్రశ్నించారు. నువ్వు ఏ పార్టీ పక్షాన మాట్లాడుతున్నావని కడియం శ్రీహరిని అడిగామన్నారు. కానీ కాంగ్రెస్ ఎమ్మెల్యే అందరూ నన్ను టా÷–గ్గ÷ట్ చేశారని పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రజల పక్షాన నిలబడినందుకు తనను టార్గెట్ చేశారని అన్నారు. నిరుద్యోగుల పక్షాన ఉద్యోగాలు అడిగినందుకు టార్గెట్ చేస్తున్నావా అని ప్రశ్నించారు. పెన్షన్లు ఎందుకు పెంచలేదని ప్రశ్నిస్తే టార్గెట్ చేస్తున్నావా అని నిలదీశారు. ప్రజల కోసం పోరాడుతున్నందుకే తన గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఎథిక్స్ కమిటీకి కాంగ్రెస్ నేతల తిట్లు కనిపించవా అని ప్రశ్నించారు. దానం తిట్లు ఎథిక్స్ కమిటీకి రావా అని అడిగారు. అసెంబ్లీలో కాంగ్రెస్ నేతలు మాట్లాడిన బూతులు అందరూ చూశారని తెలిపారు. కడియం శ్రీహరి బీఆర్ఎస్‌లో ఉంటే కేసీఆర్, హరీశ్‌రావును ఎందుకు విమర్శించారని ప్రశ్నించారు. హామీలపై మేం ప్రశ్నిస్తే మమ్మల్ని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టార్గెట్ చేశారని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా ప్రజల కోసం పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అవినీతిని బయటపెడితే ప్రభుత్వం స్పందించడం లేదని కోరుట్ల ఎమ్మెల్యే కల్వంకుట్ల సంజయ్ మండిపడ్డారు. మైనింగ్‌పై జరుగుతున్న అవినీతిపై హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. సభాసంఘం వేయాలని అసెంబ్లీలో బీఆర్ఎస్ డిమాండ్ చేసిందని గుర్తుచేశారు. ఎమ్మెల్యే సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. నిజమైన నాయకులంటే పార్టీ లైన్‌లో ఉండాలి.. కానీ పార్టీ మారిన మనిషిని మీ భుజాల మీద ఎత్తుకుంటున్నారని మండిపడ్డారు.. తోటి శాసనసభ్యుడిని తిట్టేందుకు మంత్రులకు మైక్‌లు ఇచ్చారని అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో మంత్రులు ఒక్కరైనా సబ్జెక్ట్ మాట్లాడారా అని ప్రశ్నించారు. స్వర్ణకారుల కష్టాల గురించి ఒక్కరైనా మాట్లాడారా అని అడిగారు. అవినీతి మంత్రిని, పార్టీ మారిన వ్యక్తిని వెనుకేసుకొచ్చారని తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అయితే మా వెనుకాల కూర్చోవాలి కదా అని ప్రశ్నించారు. కడియం శ్రీహరి వంటి నాయకుడి మీరు వెనుకేసుకొస్తారా అని కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కడియం శ్రీహరి ఏ పార్టీ అని మేం తప్పకుండా అడుగుతామని తెలిపారు. తొలిసారి అసెంబ్లీకి వచ్చిన ఎమ్మెల్యేలు రాజ్యాంగ విలువలు కాపాడాలని సూచించారు. అసెంబ్లీలో చర్చ చూసి పిల్లలు నవ్వుకుంటున్నారని అన్నారు. సభలో పాలసీల గురించి మాట్లాడుతున్నామా? అని అడిగారు. మనం చర్చించాల్సింది ప్రజల సమస్యల గురించి మాత్రమే అని స్పష్టం చేశారు.

# రెండు పంచాయితీలకు వికాస్ పురస్కారాలు

(మొదటి పేజీ తరువాయి)

సతత్ వికాస్ పురస్కారాలు' రాష్ట్రంలోని రెండు గ్రామ పంచాయతీలను వరించాయి. వికారాబాద్ జిల్లా కోటేపల్లి మండలానికి చెందిన మోతుకుపల్లి గ్రామ పంచాయతీ 'గుడ్ గవర్నెన్స్' విభాగంలో జాతీయ అవార్డును దక్కించుకోగా, సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి మండల పరిధిలోని ఫసల్వాడి గ్రామ పంచాయతీ 'విమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ' విభాగంలో అత్యుత్తమ పురస్కారాన్ని సాధించింది. గ్రామ స్థాయిలో అత్యంత పారదర్శకమైన పరిపాలన అందించడం, అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వామ్యం చేయడం , మహిళా సాధికారత, భద్రత, సంక్షేమ కార్యక్రమాల అమలులో చూపిన అసాధారణ కృషికి గుర్తింపుగా ఈ అవార్డులు లభించాయి. జాతీయ స్థాయిలో తెలంగాణ పంచాయతీలకు ఈ గౌరవం దక్కడం పట్ల రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణాభివృద్ధి, పారదర్శక పాలన , మహిళా సాధికారత దిశగా తమ ప్రభుత్వం తీసుకుంటున్న పటిష్టమైన చర్యలకు ఈ అవార్డులే నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. ఈ అద్భుత విజయాన్ని సాధించిన మోతుకుపల్లి, ఫసల్వాడి గ్రామ పంచాయతీల ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థాయి సిబ్బంది , గ్రామస్థులకు ఆమె హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఇలాంటి విజయాలు రాష్ట్రంలోని ఇతర పంచాయతీలకు గొప్ప ప్రేరణగా నిలుస్తాయని, భవిష్యత్తులో మరిన్ని గ్రామాలు అభివృద్ధి బాటలో నడిచి జాతీయ స్థాయిలో తెలంగాణ కీర్తిని చాటాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు.

# కొండగట్టు ఆలయంలో అపశృతి

**- చలువ పందిళ్లు కూలి 15మందికి గాయాలు**

**తొలి అక్షరం/జగిత్యాల,ఏప్రిల్ 1:** జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజన్న ఆలయంలో అపశ్రుతి నెలకొంది. ఆలయం వద్ద వేసిన చలువ పందిరి కూలి 15 మంది భక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాసిరకంగా ఏర్పాట్లు చేయడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని ఆరోపిస్తున్నారు. హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా నేటి నుంచి మూడు రోజుల పాటు ఉత్సవాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో హనుమాన్ మాల విరమణ కోసం భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. ఈ క్రమంలో ఆలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులకు తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎండ తీవ్రత దృష్ట్యా ఆలయ పరిసరాల్లో చలువ పందిళ్లు కూడా వేశారు. ఈ క్రమంలో నాసిరకంగా వేయడంతో చలువ పందిరి కూలిపోయిందని భక్తులు ఆరోపిస్తున్నారు.

# కాంగ్రెస్ ప్రిన్స్‌కు వందోసారి కూడా ఓటమి ఖాయం: మోదీ

(మొదటి పేజీ తరువాయి)

అస్సాంలో బీజేపీ హ్యాట్రిక్ విజయంతో తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది' అని ప్రధాని అన్నారు. కాంగ్రెస్‌కి హ్యాట్రిక్ పరాజయం, ఆ పార్టీ యువరాజు రాహుల్‌కు వందోసారి ఓటమి ఖాయమని చెప్పారు. మూడోసారి ప్రధానిగా తాను హ్యాట్రిక్ సాధించానని, అస్సాంలో బీజేపీని కూడా హ్యాట్రిక్ విజయంతో ప్రజలు ఆశీర్వదిస్తారనే గట్టి నమ్మకంతో ఉన్నానని పేర్కొన్నారు.

బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోను మోదీ ప్రస్తావిస్తూ, ప్రధాన మంత్రి ఆవాస్ యోజనతో అస్సాంలోని 15 లక్షల కుటుంబాలు లబ్ది పొందుతాయని, ఇంతవరకూ ఇళ్లు రాని ప్రతి ఒక్కరికీ పక్కా ఇల్లు ఇచ్చేందుకు కృషి చేస్తామని చెప్పారు. పేద కుటుంబాలను కేజీ నుంచి పీజీ వరకూ ఉచిత విద్య కల్పిస్తామన్నారు. ఆదివాసీల హక్కులను కాపాడాతామని, ఉమ్మడి పౌర స్మృతి అమలు చేస్తామని పేర్కొన్నారు. 126 మంది సభ్యుల అస్సాం అసెంబ్లీకి ఏప్రిల్ 9న ఒకే విడతలో ఎన్నికలు జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టు నోటీసులు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ:ఏప్రిల్ 1:** ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఎదురుదెబ్బ తగిలింది. ఆయనకు ఢిల్లీ హైకోర్టు బుధవారంనాడు నోటీసులు పంపింది. ఎక్సైజ్ పాలసీ కేసులో సమన్లు జారీ చేసినప్పటికీ కేజ్రీవాల్ హాజరుకాలేదంటూ ఈడీ నమోదు చేసిన రెండు వేర్వేరు కేసుల్లో ఆయనను రౌస్ ఎవెన్యూ కోర్టు ఇటీవల నిర్దోషిగా ప్రకటించింది. దీనిని ఎన్‌ఫోర్స్‌మెంట్ డెరెక్టరేట్ హైకోర్టులో సవాలు చేసింది.విచారణ చేపట్టిన హైకోర్టు కేజ్రీవాల్‌కు తాజాగా నోటీసులు పంపింది. తదుపరి విచారణను ఏప్రిల్ 29వ తేదీకి వాయిదా వేసింది.ఈడీ పిటిషన్‌పై జస్టిస్ స్వర్ణకాంత శర్మ నేతృత్వంలోని ఏకసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. కేజ్రీవాల్‌కు ముందుగానే నోటీసులు ఇచ్చినప్పటికీ ఆయన ఉద్దేశపూర్వకంగానే విచారణకు హాజరుకాలేదని ఈడీ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. కేజ్రీవాల్‌ను నిర్దోషిగా ప్రకటించి ట్రయల్ కోర్టు తప్పిందం చేసిందన్నారు. ఈడీ వాదనలు విన్న ధర్మాసనం కేజ్రీవాల్‌కు నోటీసులు జారీ చేయాలని ఆదేశిస్తూ ఈనెల 29వ తేదీకి కేసును వాయిదా వేసింది.దీనికిముందు, మనీలాండరింగ్ కేసులో కేజ్రీవాల్‌పై విచారణకు తగిన ఆధారాలు లేవంటూ ఫిబ్రవరి 27న విచారణ కోర్టు ఆయనను నిర్దోషిగా ప్రకటించింది. కేజ్రీ వాల్‌తో పాటు సిసోడియా, మరో 21 మందిని లిక్కర్ పాలసీ కేసులో నిర్దోషులుగా ప్రకటించింది. ఈ తీర్పును సవాలు చేస్తూ సీబీఐ దాఖలు చేసిన పిటిషన్ కూడా ప్రస్తుతం హైకోర్టు విచారణలో ఉంది.

# జిఎస్టీ వసూళ్లలో 8.8 శాతం వృద్ధి

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 1:** దేశంలో జిఎస్టీ వసూళ్లు నెలనెలా భారీగా వసూలు అవుతున్నాయి. దీంతో కేంద్రానికి భారీగా ఆదాయం సమకూరుతోంది. దేశంలో స్థూల వస్తు, సేవల పన్ను వసూళ్లు భారీగా నమోదయ్యాయి. మార్చి నెలకు గానూ 8.8 శాతం వృద్ధితో రూ.2 లక్షల కోట్ల మేర వసూళ్లు నమోదయ్యాయి. దేశీయంగా విక్రయాలు పెరగడం, దిగుమతుల కారణంగా పన్ను వసూళ్లు ఈస్థాయిలో పెరిగినట్లు ప్రభుత్వ గణాంకాలను బట్టి తెలుస్తోంది. గతేడాది మార్చిలో జీఎస్టీ వసూళ్లు రూ.1.83 లక్షలుగా నమోదయ్యాయి. దేశీయంగా విక్రయాల ద్వారా 5.8 శాతం వృద్ధితో రూ.1.46 లక్షల కోట్ల మేర జీఎస్టీ ఆదాయం సమకూరగా.. దిగుమతుల రూపంలో 17.8 శాతం వృద్ధితో రూ.53,861 కోట్ల వసూళ్లు నమోదయ్యాయి. రిఫండ్ల సర్దుబాటు అనంతరం నికరంగా జీఎస్టీ వసూళ్లు రూ.1.78 లక్షల కోట్లుగా నమోదైనట్లు కేంద్రం వెల్లడించింది. 2025–26 ఆర్థిక సంవత్సరం మొత్తానికి 8.3 శాతం వృద్ధితో జీఎస్టీ వసూళ్లు రూ.22.27 లక్షల కోట్లుగా నమోదైనట్లు కేంద్రం వెల్లడించింది.

# నేటి నుంచి భూభారతి అమలు

(మొదటి పేజీ తరువాయి)

కూడా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఐదు మండలాల్లో ప్రతీ సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలోనే భూధార్ నంబర్‌ను కేటాయించనున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. ఇప్పటికే నక్ష లేని ఐదు గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేసి, భూధార్ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఒక్క క్లిక్‌తో రైతుల భూములకు సంబంధించిన పూర్తి సమాచారం లభించేలా పోర్టల్‌ను రూపొందించామని, ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నంబర్ ద్వారా లాగిన్ అయ్యి వివరాలు పొందవచ్చని చెప్పారు. ధరణిలో 36 మాడ్యూల్స్ ఉండగా.. వాటి గందరగోళానికి చెక్?పెడుతూ భూభారతిలో అన్నింటినీ ఒకే చాప్టర్ కిందకు తీసుకువచ్చినట్లు స్పష్టం చేశారు.

# ఆరు గ్యారెంటీలపై నిలదీయండి: రామ్

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 1:** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో 6 గ్యారంటీల అమలులో అనుసరిస్తున్న నిర్లక్ష్యవైఖరిపై నిరసన తెలుపుతూ నిలదీయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రామచందర్‌రావు పార్టీ కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రాగానే ముందుగా 6 గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి రెండేళ్లయినా ఇంతవరకు అమలు చేయకుండా మోసం చేస్తుందని అన్నారు. ఓటర్ల జాబితా సమగ్ర సర్వేలో బూత్ స్థాయి కార్యకర్తలు బీఎల్‌వోలతో కలిసి ఇంటింటికి వెళ్లి బోగస్ ఓటర్లను ఏరి వేయడంలో సహకరించాలన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికలు రాబోయే రోజుల్లో ఎప్పుడైనా వచ్చే అవకాశమున్నందున పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

# నేడు నగరంలో హనుమాన్ శోభాయాత్ర



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 1 :** నగరంలో హనుమత్ జయంతికి భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇకపోతే గురువారం హనుమత్ జయంతి సందర్భంగా శోభాయాత్ర నిర్వహించడం ఏటా ఆనవాయితీగా వస్తోంది. ఏప్రిల్ 2న హనుమాన్ శోభాయాత్ర ప్రశాంతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు సిటీ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉత్సవ నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించాక పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రధాన యాత్రలో సుమారు 168 శోభాయాత్రలు కలవనున్న నేపథ్యంలో అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకో కుండా సుమారు 3వేల మంది పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు.యాత్ర నిర్వహణలో వలంటీర్లకు తగిన శిక్షణ ఇచ్చి, రోప్ పార్టీ సభ్యులను అధిక సంఖ్యలో ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులకు సీపీ సూచించారు. ఫ్లై ఓవర్లు, రైల్వే బ్రిడ్జిల వద్ద తగిన జాగ్రత్తలు పాటించాలని, ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ముందస్తు మళ్లింపులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గౌలిగూడ రామమందిరాన్ని దర్శించుకున్న సీపీ సజ్జనార్ అక్కడి నుంచి తాడ్‌బండ్ హనుమాన్ దేవాలయం వరకు ఉన్న 12 కిలోమీటర్ల శోభాయాత్ర మార్గాన్ని వాహనంపై క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో రోడ్లపై చెత్తాచెదారం, మట్టికుప్పలు, రాళ్లు లేకుండా, రోడ్డుపైకి వచ్చే చెట్టుకొమ్మలు తొలగించే పనులు చేస్తున్నారు. ప్రజలు శాంతియుతంగా యాత్ర జరిగేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# అక్షరానికి అండగా.. విద్యాభివృద్ధికి ముదిరెడ్డి కుటుంబం బాసట




**తొలి అక్షరం/మాడుగులపల్లి/ఏప్రిల్ 1:** గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలు బలోపేతమైతేనే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని నిరూపించారు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి. మాడుగులపల్లి మండలం ఇందుగుల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో తరగతి గదుల కొరత వల్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు పడుతున్న ఇబ్బందులను గమనించిన ఆయన, తక్షణమే స్పందించి అద్భుతమైన చొరవ చూపారు. తన తండ్రి కీ.శే. ముదిరెడ్డి లింగారెడ్డి జ్ఞాపకార్థం, మనుమరాండ్ర సహకారంతో అతి తక్కువ కాలంలోనే రెండు అత్యాధునిక తరగతి గదులను నిర్మించి పాఠశాలకు అప్పగించారు. ప్రభుత్వ సాయం కోసం వేచి చూడకుండా, సొంత నిధులతో విద్యా మందిరాన్ని తీర్చిదిద్దిన సుధాకర్ రెడ్డి నీ ఉదారతపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఇ.ఓ శంకరమ్మ, గ్రామ పెద్దలు కృష్ణయ్య, నాగరాజు, దామోదర్ రెడ్డి, శోభన్ రెడ్డి, పరశురాములు, నరసింహ పలువురు మహిళలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్య యొక్క ప్రాధాన్యతను గుర్తించి, భావి భారత పౌరుల కోసం తమ వంతు సహాయం అందించిన ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి , వారి కుటుంబ సభ్యులకు మా పాఠశాల ఉపాధ్యాయ బృందం తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన యువకుడి కుటుంబానికి ఆర్థిక సాయం: ఉప సర్పంచ్ ఉగ్గిడి సత్యనారాయణ చొరవ



**తొలి అక్షరం/మాడుగులపల్లి/ఏప్రిల్ 1:** మాడుగులపల్లి మండలం గజలపురం గ్రామానికి చెందిన చిట్టిగోర్ల శివ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మరణించడం జరిగింది. మృతుని కుటుంబాన్ని స్వయంగా పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్టకాలంలో శివ కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా ఇస్తూ, తక్షణ సహాయంగా 4,000/- రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల వరుసగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల పట్ల సత్యనారాయణ ఆందోళన వ్యక్తం చేస్తూ వాహనదారులకు కీలక సూచనలు చేశారు. ప్రతి మోటార్ సైకిల్ వాహనదారుడు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలి. రోడ్లపై ప్రయాణించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, వేగ నియంత్రణ పాటించాలని కోరారు. ప్రతి ఒక్కరూ క్షేమంగా ఇంటికి చేరాలన్నదే నా ఆకాంక్ష. దయచేసి నిర్లక్ష్యం చేయకుండా హెల్మెట్ ధరించి మీ ప్రాణాలను, మీ కుటుంబ సభ్యుల భవిష్యత్తును కాపాడుకోండి అని ఆయన భావోద్వేగంతో విన్నవించారు. ప్రమాదం జరిగినప్పుడు బాధపడటం కంటే, ప్రమాదం జరగకుండా ముందే జాగ్రత్త పడటం మిన్న. హెల్మెట్ ధరించడం భారం కాదు, అది మీ ప్రాణానికి కవచం అని తెలియజేశారు.

## హెల్మెట్ తప్పనిసరి పై గ్రామాల తీర్మానం




**తొలి అక్షరం /నర్సింహులపేట, ఏప్రిల్ 01:** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలోని కౌసల్యాదేవిపల్లి, జయపురం గ్రామాల్లో 'అరైవ్ అలైవ్' కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియమాలు పాటించాలని, మైనర్‌లకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల పంచాయతీలు హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనదారులను గ్రామంలోకి అనుమతించరాదని తీర్మానం చేశాయి. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 20క్వింటాల నల్ల బెల్లం 50 కేజీల పటిక పట్టివేత

### బొలెరో ట్రాలీ సీజ్, నలుగురిపై కేసు నమోదు

### చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే సహించేది లేదు: ఎస్సై చిర్ర రమేష్ బాబు

**తొలి అక్షరం/నెల్లికుదురు, ఏప్రిల్ 01 :** చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే ఎంతటి వారనైనా సహించేది లేదని ఎస్సై చిర్ర రమేష్ బాబు అన్నారు. ఎస్సై వివరాలు తెలుపుతూ బుధవారం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మండలంలోని నైనాల క్రాస్ వద్దకు వెళ్లేసరికి అక్రమంగా తరలిస్తున్న 40 బస్తాల నల్లబెల్లం, ఒక్క బస్తా పటిక , 5 లీటర్ల గుడుంబా తరలిస్తున్న బొలెరో ట్రాలీ పట్టుకొని అందులో ఉన్న వ్యక్తులను పట్టుకొని వివరాలు తెలుసుకోగా 1. మహబూబాబాద్ మున్సిపాలిటీ గ్రామం ఏటిగడ్డ తండా కు చెందిన బానోత్ కిరణ్, 2. గూడూరు గ్రామం అలకుంట్ల అనిల్ గా చెప్పగా వారి మీద వారితో పాటు ఉండి పారిపోయిన 3. ఆవులేగా తండాకు చెందిన గూగులోత నరేష్, 4. బంజర గ్రామానికి చెందిన బానోత్ సాయి కిరణ్ అను వ్యక్తుల మీద కేసు నమోదు చేశామని పట్టుకున్న వాటి విలువ రెండు లక్షల ఏడు వేలు ఉంటుందని, చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఎస్సై రమేష్ బాబు అన్నారు.



# కార్మికుల కడుపు కొడితే.. పంచాయతీల ముట్టడి తప్పదు!

### రూ. 10 లక్షల బీమా, ఈఎస్ఐ, పీఎఫ్ కల్పించాలి

### రెండు జతల యూనిఫాం, బెల్లం, సబ్బులు పంపిణీ చేయాలి

### వేతనాలివ్వని గ్రామ పంచాయతీల ముందు రాస్తారోకోలు

### సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం ఎల్లన్న హెచ్చరిక

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఏప్రిల్ 1:** మహబూబాబాద్ జిల్లాలోగ్రామ పంచాయతీల్లో అహర్నిశలు శ్రమిస్తూ పల్లెల పరిశుభ్రతకు పాటుపడుతున్న పారిశుద్ధ్య కార్మికుల పట్ల పాలకవర్గాలు అనుసరిస్తున్న మొండి వైఖరిపై నిరసన జ్వాలలు ఎగిసిపడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికుల వేతనాల కోసం 15వ ఆర్థిక సంఘం నిధులు లేదా గ్రామ పంచాయతీ సమకూర్చుకున్న సొంత వనరుల నుంచి చెల్లింపులు జరపాలని స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, మహబూబాబాద్ జిల్లాలోని పలు గ్రామాల్లో పరిస్థితి దయనీయంగా మారిందని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం ఎల్లన్న



తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శనివారం ఆయన జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై సమరశంఖం పూరించారు. **నిధులున్నా కార్మికుల పొట్టకొడతారా?** "ప్రభుత్వ ఖజానాలో నిధులు మూలుగుతున్నాయి.. కానీ కార్మికుల కడుపు మాత్రం ఎండుతోంది. ఇది అత్యంత దారుణం" అని బొల్లం ఎల్లన్న ధ్వజమెత్తారు. గ్రామ పంచాయతీ అకౌంట్లలో ప్రభుత్వ నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ, కొత్తగా ఎన్నికైన కొన్ని పాలకవర్గాలు కార్మికులకు జీతాలు ఇవ్వడానికి నిరాకరిస్తున్నాయని ఆరోపించారు. ఈ అన్యాయాన్ని ప్రశ్నించాల్సిన పంచాయతీ కార్యదర్శులు కూడా పాలకవర్గాలకు కొమ్ముకాస్తూ కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం జారీ చేసిన జీవోను అమలు చేయని పక్షంలో, ఏ గ్రామ పంచాయతీ అయితే వేతనం ఆపుతుందో ఆ కార్యాలయం ముందే జిల్లాలోని పారిశుద్ధ్య కార్మికులందరం ఏకమై ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. **అమలుకు నోచని ఉమ్మడి రాష్ట్ర నాటి ఉత్తర్వులు** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమల్లో ఉన్న ఉత్తర్వుల ప్రకారం కార్మికులకు అందాల్సిన కనీస సౌకర్యాలను ప్రస్తుత ప్రభుత్వం విస్మరించిందని ఎల్లన్న ఆవేదన వ్యక్తం చేశారు. ఏటా రెండు జతల యూనిఫాంలు, అవసరమైన పనిముట్లు విధిగా పంపిణీ చేయాలని, ఆరోగ్య రక్షణ కోసం బెల్లం, సబ్బులు, కొబ్బరి నూనెను నిరంతరం సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు విధుల్లో ఉన్న కార్మికులకు పది లక్షల రూపాయల ప్రమాద బీమా (ఇన్సూరెన్స్) సౌకర్యం కల్పించాలని, అందరికీ ఈఎస్ఐ, పీఎఫ్ సదుపాయా లు కల్పించి వారి భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు. పారిశుద్ధ్య కార్మికుల కష్టాన్ని గుర్తించకుండా వారిని రోడ్డున పడేసే చర్యలను మానుకోకపోతే, జిల్లావ్యాప్తంగా పారిశుద్ధ్య పనులను స్తంభింపజేసి పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



# బంజారా నాయకుల ఆధ్వర్యంలో నూతన గోడ పత్రిక ఆవిష్కరణ

**తొలి అక్షరం/మరిపెడ ఏప్రిల్ 1:** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ మాకుల తండా పరిధిలో ఉన్న భావసంగ్ మహారాజ్ మరియు మ్యారమా భవానీ మాకుల క్షేత్ర జాతర పోస్టర్ ను డోర్నకల్ నియోజకవర్గం లో ఉన్న మరిపెడ హెడ్ క్వార్టర్ లో ఉన్న ఐబీ గెస్ట్ హౌస్ లో ఈ రోజు పోస్టర్ను ఆవిష్కరణచేయడం జరిగింది ఈ కార్యక్రమానికి లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ హాజరు అవ్వడం జరిగింది. ఈ పోస్టర్ యొక్క ముఖ్య ఉద్దేశం ఏమిటంటే రేపు రెండవ తారీఖున మాకుల భావసంగ్ బావా క్షేత్రం లో స్వామి తలంబ్రాల కార్యక్రమం ఉంటుంది అలాగే 15 వ తారీకున బండ్లు తిరిగే కార్య క్రమం ఉంటుంది అని తెలియ చేస్తూ ఆ రోజున జాతి తరుపున 7 గురు అమ్మవార్లకు అలాగే 6 గురు జాతి గురువులకు భోగ్ భండార్ కార్యక్రమం ఉంటుంది అని పేర్కొంటూ మాకుల రెండవ జాతి ఆత్మ గౌరవ సదస్సు ఉంటుంది అని తెలియచేయడమే అని పేర్కొన్నారు. బావసంగ్ మహారాజ్ పేరు మీద మా లంబాడీల కు స్వామి వారు ప్రీతిపాత్రులు అని గుర్తు చేశారుముఖ్యంగా స్వామి భక్తులైన హతిరం మహారాజ్ అలాగే భావ సంగ్ మహారాజ్ అలాగే మా యొక్క బుడియ బాపూ లు మా యొక్క లంబాడీ ప్రజలకు ప్రీతి పాత్రులు. అందులో భాగంగా రంగుండ్లలో బుడియా బాపూ గుడి ఉంది అలాగే ఇక్కడ మరిపెడ మాకుల తండాలో భాసింగ్ మహారాజ్ గుడి ఉంది అలాగే




తిరుపతి కొండ మీద హాతి రామ్ మహారాజ్ గారి గుడి ఉంది అని తెలియ చేశారు. ఈరోజు తెలంగాణ రాష్ట్రం లో చూసుకుంటే లోకమసంద్ మహారాజ్ ఉత్సవాలు రాష్ట్ర పండగగా జరుగుతున్నాయి అందుకోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నాము అలాగే ముఖ్యంగా మరిపెడ మండలం మా కుల తండా లో మా యొక్క ప్రజలకు మా భక్తులకు భావసంగ్ మహారాజ్ ప్రీతిపాత్రుడు అలాగే మ్యారమా భవాని పేరు మీద మాకుల ఏడుగురు మాతలలో ఒకరు కొలువు అయి ఉన్నారువిగ్రహ ప్రతిష్ట పూజ కూడా పోయిన సంవత్సరం చేయడం జరిగింది. భావసంగ్ మహారాజ్ బండ్లు తిరిగే రోజున ఇక్కడ మా వాళ్ళు మేకపోతులను సమర్పిస్తారు అని కూడా తెలియ చేశారు. కావున వెంకటేశ్వర స్వామి అంశ భావసంగ్ మహారాజ్ పేరు మీద ఏదైతే గుడి ఉందో వారి యొక్క కళ్యాణము 2 వ తారీకున ఉంది, అలాగే 15వ తారీఖున బండి తిరిగే కార్యక్రమం ఉంది కాబట్టి రాష్ట్ర నలుమూలల నుంచి అందరూ హాజరు కావాలని భక్తులను కోరడం జరిగింది. మ్యారమా భవానీ విగ్రహ ప్రతిష్ట గౌరవ మాజీ ఎంపీ మాజీ ఎమ్మెల్యే సురేందర్ రెడ్డి గారి చేతుల మీద జరిగి ఒక్క సంవత్సరం అవుతున్న కూడా ఎలాంటి పేర్లు గాని రాయలేదు అలాగే ఎలాంటి శిలాఫలకం కానీ పెట్టలేదు కావున మా యొక్క లంబాడీ కుల సంఘాల తరుపున లంబాడీ బావాజీ సంఘాల తరపున మేము కోరుకునేది ఒకటే మా అమ్మవారు మ్యారమాభవాని పేరు మీద శిల ఫలకాలు అలాగే బోర్డు లు ఏర్పాటు చేయాలని కోరుతున్నాము. అలాగే ఎలాగైతే లోక మసంద్ మహారాజు గారి పండగ ఈ రోజు రాష్ట్ర పండగగా గుర్తించి నాలుగు రోజులు కలెక్టర్ గారు అక్కడ నారాయణపేట జిల్లా లో ఉత్సవాలు చేస్తున్నారో ఆ విధముగా మాకుల భావసంగ్ మహారాజ్ గారి ఉత్సవాలను రాష్ట్ర స్థాయి పండగగా గుర్తించాలని కోరుకుంటున్నాము అని జాదవ్ రమేష్ నాయక్ తెలిపారు. ఈ కార్య క్రమం లో లంబాడీ సంఘాల రాష్ట్రే నాయకులు భరత్ నాయక్, జిల్లా నాయకులు భూక్యా గోపి నాయక్, బోడ రమేష్ నాయక్, జరుపుల సురేష్ నాయక్, అలాగే మాకుల మ్యారామా భవానీ బుడియా బాపు పూజారి సీతారాం నాయక్, రాజేష్ నాయక్ భూక్యా, రాజేష్ నాయక్ ధారావత్, రాజేందర్ నాయక్ , మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అంజద్ అలి ఆత్మీయ అభినందన సభ

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సీనియర్ నాయకులు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో సబ్ రిజిస్ట్రార్ గా పదవీ విరమణ పొందిన అంజద్ అలి ఆత్మీయ అభినందన సభ హనుమకొండ లోని టీజీవో భవన్ లో జరిగింది. టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నమనేని జగన్ మోహన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథి గా పాల్గొన్న ఉమ్మడి వరంగల్ జిల్లా టీజీవో మాజీ అధ్యక్షులు,ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యోగ జేఏసీ మాజీ చైర్మన్ పరిటాల సుబ్బారావు,రాష్ట్ర టీఎన్జీవో ల సంఘం మాజీ అధ్యక్షులు & టి.ఎస్.పీ.ఎస్.సి మాజీ మెంబర్ కారం రవీందర్ రెడ్డి లు హాజరయ్యారు. ముఖ్య అతిథి పరిటాల సుబ్బారావు మాట్లాడుతూ...అంజద్ తెలంగాణ మలిదశ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని,తన వృత్తి ధర్మంతో పాటు,పలు సేవా కార్యక్రమాలు చేస్తూ ఎల్లప్పుడూ ఆదర్శంగా ఉండేవారని కొనియాడారు. మరొక అతిథి కారం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... హిందూ,ముస్లిం, క్రిస్టియన్ ల సౌభ్రాతృత్వానికి సూచికగా రంజాన్ పండుగను వేడుకలా నిర్వహించే వారని అదేవిధంగా మిగితా హిందూ,క్రిస్టియన్ పండుగలను కూడ అదే స్ఫూర్తితో జరుపుకునే వారని అభినందించారు. టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు జగన్మోహన్ రావు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా. టి ఎన్ జీ ఓ కోశాధికారిగా, టీజీవో ఉపాధ్యక్షునిగా, జనగామ జిల్లాకు తొలి టీ జీ ఓ అధ్యక్షునిగా వివిధ హోదాలలో పనిచేసి తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘానికి, టి ఎన్ జీ ఓ యూనియన్ కు ఎనలేని సేవ చేశారని అభినందించారు. ఈ సమావేశంలో టిజీవో హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకవరం శ్రీనివాస్ కుమార్,జిల్లా కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్,టిజీవో వరంగల్







జిల్లా కార్యదర్శి ఫణి కుమార్, టి జి ఓ రాష్ట్ర కార్యదర్శులు కోలా రాజేష్,కిరణ్ కుమార్ గౌడ్,ఆస్నాల శ్రీనివాస్,హనుమకొండ టీఎన్జీవో అధ్యక్షులు ఆకుల రాజేందర్,వరంగల్ జిల్లా టీఎన్జివో అధ్యక్షులు గజ్జెల రాంకిషన్,క్లాస్ IV ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాస్యా నాయక్ లు మాట్లాడారు. ఈ సందర్భంగా వరంగల్,హనుమకొండ జిల్లాల అధికారులు,ఉద్యోగులు,అంజద్ అలీ బందూ మిత్రులూ ఘనంగా సన్మానించారు.

టి జి ఓ కోశాధికారి రాజేష్ కుమార్,హనుమకొండ జిల్లా టి ఎన్ జీ ఓ కార్యదర్శి సోమయ్య,వెంకటేశ్వర్లు,వై అన్వర్ హుస్సేన్, చంద్రశే ఖర్, సారంగపాణి,ట్రేసా నాయకులు రాజ్ కుమార్, రఘుపతి రెడ్డి,ఉమ్మడి వరంగల్ జిల్లా టి జి ఓ, టి ఎన్ జీ ఓ కార్యవర్గ సభ్యులు,మాధవి, పవిత్ర, మాధవ రెడ్డి,సతీష్ రెడ్డి, రవీంద్ర, వాసం శ్రీనివాస్ ,ఖాజా, హసన్,సురేష్ కుమార్, సాయిరాజ్, సతీష్, రాజేష్ రెడ్డి, రమణా రావు, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, డానియల్, కొర్నేలి యస్,అమర్,జగదీశ్వర్,ప్రాథమిక సభ్యులు, బంధుమిత్రులు,శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు





**తొలి అక్షరం /నర్సింహులపేట ఏప్రిల్ 1 :** మండల కేంద్రంలోని ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో బుధవారం అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు, హోమాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎస్సై మాలోతు సురేష్ హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.ఈ వేడుకల్లో భక్తులు భారీగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకుడు దేవేందర్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు.సాయంత్రం పురవీధుల్లో రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు అయ్యప్ప కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## ఎనుముల తిరుపతిరెడ్డిని కలిసిన నాతి పరశురాములు గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 1:** రామన్నపేట మండలం కుంకుడు పాముల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు నాతి పరశురాములు గౌడ్, హైదరాబాదులోని హైటెక్ సిటీలో రాష్ట్ర ముఖ్యమంత్రిఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల తిరుపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపినారు ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు నాగరాజు అవినాష్ చందు తదితరులు పాల్గొన్నారు

## నిరంతరంగా సాగుతున్న కోతుల పట్టే కార్యక్రమం



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 1:** సర్పంచ్ గర్ధాస్ విక్రమ్ ఆధ్వర్యంలో ఇంద్రపాలనగరంలో వివిధ ప్రాంతాలలో సుమారు 80 కోతులు పట్టీ అటవీ ప్రాంతాలకు తరలించడం జరిగిందిలి. అనంతరం వారు మాట్లాడుతూ కోతుల పట్టే కార్యక్రమం అనేది నిరంతర ప్రక్రియ అని తెలిపారు

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ నెంబర్‌గా ఏల చంద్రశేఖర్ నియమించిన బిజెపి

**తొలి అక్షరం :వలిగొండ, ఏప్రిల్, 01:** ఏల చంద్రశేఖర్ మాట్లాడుతూ నా పైన నమ్మకంతో, పెద్ద బాధ్యతలు నియమించిన రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు కి, అలాగే బిజెపి జిల్లా నాయకులకు, వలిగొండ మండల నాయకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు, రాబోయే రోజులలో బిజెపి అధికారం కోసం, కష్టపడుతూ కార్యకర్తల కష్టాలలో పాలుపంచుకుంటూ, రామరాజ్యము రావాలని, ఈ సందర్భంగా మాట్లాడారు, ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనే అభినందించారు.



# ఇందిరమ్మ ఇంటికి ముగ్గులు .. గ్రామానికి సౌభాగ్యం

- లింగారెడ్డి గూడ సర్పంచ్ ఎంసి ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ ఎర్రోళ్ల అశోక్
- ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు ముగ్గులతో లబ్ధిదారులలో ఆనందం





**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 01:** ఇందిరమ్మ ఇంటికి ముగ్గులు గ్రామానికి సౌభాగ్యమని లింగారెడ్డి గూడ గ్రామ సర్పంచ్ ఎంసిరాజు, ఉప సర్పంచ్ ఎర్రోళ్ల అశోక్ లు అన్నారు. లింగారెడ్డి గూడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గులు వేసి శంకుస్థాపనలు చేయడం జరిగింది. లబ్ధిదారులు బీశ్వ లావణ్య భర్త బీశ్వ బలరాం, మరియు చీపిరి బిక్షపొమ్మ భర్త చీపిరి యాదయ్య లబ్ధిదారులకు ఇందిరమ్మ పథకం ద్వారా లబ్ధిదారులకు ముగ్గు వేయడం జరిగిందనీ గ్రామ ప్రజాప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎంసి ప్రవీణ్ కుమార్, గ్రామ ఉపసర్పంచ్ ఎర్రోళ్ల అశోక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు సురేష్ గౌడ్, వార్డు సభ్యులు మల్లేష్ యాదవ్, వీరేష్ గౌడ్, ఖదీర్, గంటెల శంకరయ్య, బోటి గూడెం శ్రీశైలం, బస్తపురం అంజయ్య, చాకలి మైసయ్య, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమం...



**తొలి అక్షరం :వలిగొండ, ఏప్రిల్ 01:** వలిగొండ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక శివ సాయి ఫంక్షన్ హాల్ లో 24 గంటల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోచంపల్లి, వలిగొండ మండలంలోని ప్రతి గ్రామం నుండి భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం ముగింపు సమావేశానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు , ప్రశిక్షణ కమిటీ కో కన్వీనర్ డాక్టర్ కళ్యాణ్ నాయక్ గారు ముఖ్య అతిథిగా హాజరవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ గారు, జిల్లా ప్రశిక్షణ కన్వీనర్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాది రెడ్డి గారు మండలంలోని పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, వలిగొండ బిజెపి మండల అధ్యక్షుడు బోల సుదర్శన్,. ఏలే చంద్రశేఖర్, లింగస్వామి రాచకొండ కిష్టయ్య, రంజిత్ రెడ్డి, రాస వెంకటేశం, రాములు మందుల నాగరాజు లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు..

## ములుగు వాటర్‌కు పరిష్కార మార్గం చూపగలరు





**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్1:** రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో 11వ వార్డు శివాలయం ముందు గ్రామ పంచాయతీ నుండి శివాలయం ముందు నుండి గంజి భాస్కర్ ఇంటి వెనుక ప్రవహించే మురికి నీళ్ళు మూసి నది వలె తలపిస్తున్నది దాదాపుగా ఒక ఏబది ఇండ్ల నుండి వచ్చేటటువంటి డ్రైనేజీ స్నానాల నీళు ,పాత్రలు కడిగిన,బట్టలు ఉతికిన నీరు ఏరులా ప్రవహిస్తున్నది ఇందులో ప్లాస్టిక్ గ్లాసులు,విస్తరాకులు చెత్త చెదారంతో నిండి కంపు కొడుతున్నది.పందులు, ఈగలు,దోమల నివాసానికి, అనుకూలంగా మారి ఇక్కడ నివాసంలో నివషించే ప్రజలకు నానారకాల జబ్బులతో ఇబ్బంది పడుతూ గత సర్పంచు, నూతన సర్పంచ్,ఎవరు కూడా పట్టించుకోకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతున్నది. వెంటనే అధికారులు,పాలకవర్గం స్పందించి 11 వార్డులో అండర్ డ్రైనేజీ ఏర్పాటు చేసి ఇట్టి మా సమస్యను తీర్చి మా ఈ డ్రైనేజీ వాసన నుండి మరియు దోమలు ఈగల నుండి మాకు రక్షణ కల్పించాలని 11వ వార్డు ప్రజలము గ్రామ సర్పంచ్ పరిపాలన అధికారులను బాదా తప్త హృదయంతో మా అందరి బాధలను తీర్చాలని కోరుచున్నాము.**గ్రామ సర్పంచ్ ఇడెం రాధా వివరణ...** శివాలయం నుండి సిరిపురం రోడ్డులో ఉన్న చెరువు వరకు రెండు మీటర్ల లోతుతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయవలసి ఉంటుంది దానికి సంబంధించిన సుమారు 25 లక్షల అంచనా నిధులు ప్రభుత్వం నుంచి రాగానే పూర్తి చేస్తాం అని తెలపడం జరిగింది.యాదాద్రి భువనగిరి జిల్లా కొద్దిమంది తాసిల్దార్లు అసలు ఏ పని చేయకుండా రైతులని ఆఫీసులో చుట్టూ తిప్పుకుంటున్నారు. చేయగలిగినవి అవకాశం ఉన్నయ్ ఎందుకు చేయరు.గతంలో రెవెన్యూ సమస్యలు పరిష్కారంగా గత కొన్ని సంవత్సరాలు రైతులు ఇబ్బంది పడ్డారు. ప్రస్తుతం భూభారతి వచ్చిన తాసిల్దార్ల నిర్లక్ష్యం వల్ల రెవెన్యూ సమస్యలు పరిష్కారం కావడం లేదు.ఇలాంటి తాసిల్దార్లని వెంటనే బదిలీ చేసి పనిచేసే తాసిల్దార్లని కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి.ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యేలు తాసిల్దార్ లా పనిమీద సమీక్ష నిర్వహించి తగిన పరిష్కారం చూపాలని కోరుతున్నాం ఇది అన్ని నియోజకవర్గాలకు వర్తిస్తుంది..

## ఎమ్మెల్సీ విజయశాంతికి కృతజ్ఞతలు తెలిపిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 1:** ఎమ్మెల్సీ సినీనటి సీనియర్ ఉద్యమకారిణి విజయశాంతి కి హైదరాబాదులోని బంజారాహిల్స్ లో తన నివాసంలో అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన ఉద్యమకారుల ఫోరం నాయకులను ఉద్దేశించి విజయశాంతి ఆప్యాయతతో మాట్లాడుతూ గతంలో చేసిన ఉద్యమాలు త్యాగాలు మరవరానివని గత జ్ఞాపకాలు గుర్తుకొస్తూనే ఉంటాయని ఉద్యమకారులకు తీవ్ర అన్యాయం జరిగిందని మీ యొక్క త్యాగాలు ఈ ప్రభుత్వం గుర్తిస్తుందని మీకు న్యాయం జరిగే వరకూ ఉద్యమకారుల వెంట ఉండి పోరాడుతానని తెలంగాణను సాధించడంలో ఉద్యమకారుల పాత్ర అంతా ఇంత కాదని గతాన్ని గుర్తు చేసుకుని ఉద్యమకారులకు న్యాయం జరిగేంతవరకు పోరాడుతా నని హామీ ఇచ్చారు సీనియర్ ఉద్యమకారిణి విజయశాంతి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఉద్యమకారులకు కచ్చితంగా నెరవేర్చాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న గ్రేట్ హైదరాబాద్ అధ్యక్షులు దయానంద్ సీనియర్ నాయకులు జగన్ ఆర్కే భూపాల్ నాగజ్యోతి మంజూష తొలి దశ ఉద్యమకారులు కొండ స్వామి ఆడెపు శివకుమార్ నేత తదితరులు పాల్గొన్నారు

## రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం





**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 1:** కొమ్మాయిగూడెం సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి కి, ఉత్తటూరు సర్పంచ్ కోళ్ళ రామకృష్ణ కి సన్మానం... రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర. రమేష్ గౌడ్ రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో కొమ్మాయిగూడెం సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి ని, ఉప సర్పంచ్ తీరుపాల ఐలయ్య ని, ఉత్తటూరు సర్పంచ్ కోళ్ళ రామకృష్ణ ని సన్మానించడం జరిగిందని, ఈ సందర్భంగా సాధన సమితి అధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య , వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర.రమేష్ గౌడ్ లు మాట్లాడుతూ, సాధన సమితి కార్యక్రమాలలో భాగంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లను సన్మానించడం జరిగిందని ప్రజా ప్రతినిధులు అందరూ కూడా నియోజకవర్గం రావాలని, వచ్చేదాకా మేమంతా సహకరిస్తామని ఎలాంటి పోరాటాల కైనా సిద్ధంగా ఉన్నామని, మంచి కార్యక్రమం తీసుకున్నందుకు సాధన సమితి కమిటీకి వారు అభినందనలు తెలియజేశారని వారు అన్నారు. సన్మానం కార్యక్రమంలో పాల్గొన్నవారు సాధన సమితి కార్యదర్శి గడ్డం యాదగిరి, ఎర్ర శేఖర్, బత్తుల సత్తయ్య, నకిరెకంటి నరేష్, పెండెం రవీందర్, విజయభాస్కర్, దండుగుల రాములు, నరేందర్, బోయపల్లి మల్లేశం, అంబాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపులో ఉచిత అంబలి కేంద్రం.. వీర్లపల్లి శంకర్ ప్రారంభం



**తొలి అక్షరం/షాద్ నగర్,ఏప్రిల్ 01:** షాద్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉచిత అంబలి కేంద్రాన్ని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బుధవారం ప్రారంభించారు. పేదలకు, ప్రజలకు సేవలు అందించే ఈ కేంద్రం ద్వారా స్థానికులకు మరో సౌకర్యం అందిందని ఎమ్మెల్యే తెలిపారు.షాద్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.జగన్మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసమూర్తి, ఉపాధ్యక్షురాలు సబ్య సుల్తానాకు ఎమ్మెల్యే స్వయంగా అంబలి గ్లాసులు అందజేశారు. వారితో కలిసి అంబలి సేవలు చేశారు.మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందె మోహన్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, గ్రంథాలయ కమిటీ చైర్మన్ మదన్ మోహన్ రెడ్డి, గిరిజన ఆదివాసి రాష్ట్ర కోఆర్డినేటర్ రఘునాయక్, సీనియర్ నాయకుడు చెంది తిరుపతి రెడ్డి, కౌన్సిలర్లు పెంటయ్య మురళీమోహన్ (అప్పి), బచ్చలి నరేష్, రాజు నాయక్, దిలీప్ ఖదీర్, ముబారక్ అలీ ఖాన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# స్మగ్లర్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్న ఎస్సై రమేష్ బాబు..
# లక్షల విలువైన గుడుంబా ముడిసరుకు పట్టివేత!

**ఖాకీ 'సింహగర్జన': నెల్లికుదురు క్రాస్‌రోడ్డు వద్ద స్మగ్లర్ల గుట్టురట్టు!**

**వేటగాడిలా విరుచుకుపడ్డ ఎస్సై రమేష్ బాబు: సినీ ఫక్కీలో**

**బోలెరో వాహనం ఛేజింగ్**

**40 బస్తాల నల్లబెల్లం, 50 కేజీల పటిక సీజ్ అక్రమార్కుల గుండెల్లో దడ**

**రూ. 2.07 లక్షల సరుకు స్వాధీనం.. బేడీలు పడ్డ ఇద్దరు ఖతర్నాక్ నిందితులు**

**నిరంతరం నిఘా.. నిమిషాల్లో ఆపరేషన్ ఖతం పోలీసుల పనితీరుకు జనం జేజేలు**

**మండలంలో అక్రమ దందా చేస్తే ఖేల్ ఖతం: ఎస్సై రమేష్ బాబు స్ట్రాంగ్ వార్నింగ్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఏప్రిల్ 1:** నెల్లికుదురు మండల పోలీసుల డేగ కన్ను ముందు అక్రమార్కుల ఆటలు సాగవని ఎస్సై రమేష్ బాబు మరోసారి నిరూపించారు. అక్రమ రవాణాకు కేరాఫ్ అడ్రస్‌గా మారుతున్న మార్గాలపై ఆయన ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ క్రమంలోనే బుధవారం తెల్లవారుజామున నెల్లికుదురు క్రాస్ రోడ్డు (నైనాల క్రాస్ రోడ్డు) వద్ద ఎస్సై రమేష్ బాబు తన బృందంతో కలిసి నిర్వహించిన సాహసోపేతమైన ఆపరేషన్‌లో భారీగా తరలుతున్న నల్లబెల్లం, గుడుంబా నిల్వలు పట్టుబడ్డాయి. **ఎస్సై చాకచక్యం.. నిందితులకు బ్రేక్!** మండలంలో అక్రమ రవాణా జరుగుతుందన్న ముందస్తు సమాచారంతో ఎస్సై రమేష్ బాబు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించారు. నెల్లికుదురు క్రాస్ రోడ్డు వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో, ఒక బోలెరో వాహనం పోలీసులను చూసి తప్పించుకునే ప్రయత్నం చేసింది. దీనిని గమనించిన ఎస్సై రమేష్ బాబు తనదైన శైలిలో ఆ వాహనాన్ని వెంబడించి, చాకచక్యంగా అడ్డుకున్నారు. ప్రాణాలకు తెగించి స్మగ్లర్ల వాహనాన్ని నిలువరించిన తీరు చూసి స్థానికులు ఆశ్చర్యపోయారు. **షాకింగ్ రికవరీ..** అడ్డగించిన బోలెరో వాహనాన్ని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేయగా దిమ్మతిరిగే నిజాలు బయటపడ్డాయి. వాహనంలో గుట్టుచప్పుడు కాకుండా దాచి ఉంచిన 40 బస్తాల నల్లబెల్లం (20 క్వింటాళ్లు), 50 కేజీల పటిక, మరియు 5 లీటర్ల గుడుంబాను పోలీసులు గుర్తించారు. వాహనంతో కలిపి పట్టుబడిన ఈ సరుకు విలువ సుమారు రూ. 2,07,000 ఉంటుందని నిర్ధారించారు. ఎస్సై రమేష్ బాబు సమయస్ఫూర్తితో వ్యవహరించకపోతే, ఈ మత్తు పదార్థాలు పల్లెలకు చేరి యువత జీవితాలను చిన్నాభిన్నం చేసేవి. **కేసు నమోదు వేట షురూ:** ఈ ఘటనలో పట్టుబడ్డ బానోత్ కిరణ్, అలకుంట్ల అనిల్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా, పోలీసుల నుంచి తప్పించుకున్న గూగులోత నరేష్, బానోత్ సాయి కిరణ్ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. నిందితులు నలుగురిపై కఠిన సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. **అక్రమార్కులకు హెచ్చరిక:** ఎస్సై రమేష్ బాబు మాట్లాడుతూ.. మండలంలో అక్రమ మద్యం, నల్లబెల్లం రవాణా చేసే వారిపై నిరంతరం నిఘా ఉంటుందని స్పష్టం చేశారు. ఎవరైనా చట్టవిరుద్ధ పనులకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, వారిపై పిడి యాక్ట్ కింద కేసులు నమోదు చేయడానికైనా వెనుకాడబోమని హెచ్చరించారు. ఎస్సై రమేష్ బాబు ప్రదర్శించిన ఈ ధైర్యసాహసాలు, విధి నిర్వహణలో ఆయన చూపిస్తున్న నిబద్ధతపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

## ఘనంగా కాంగ్రెస్ యువ నాయకులు మామిండ్ల సురేష్ జన్మదిన వేడుకలు

- నాయిని విశాల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం...
- రక్తదానానికి భారీగా తరలివచ్చిన యువకులు...




**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** గ్రేటర్ వరంగల్ లోని 31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు సోదరుడు కాంగ్రెస్ యువ నాయకులు మామిండ్ల సురేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తనయుడు కీర్తిశేషులు నాయిని విశాల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే సోదరుడు నాయిని అమరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. న్యూ శాయంపేట సర్కిల్ లో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో.. 31 వ డివిజన్ కు చెందిన మామిండ్ల సురేష్ అభిమానులు,యువకులు 75 మంది రక్త దానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...జన్మదిన సందర్భంగా... కేకులు కట్ చేయడం కాదు.. పార్టీలు చేసుకోవడం కాదు..జన్మదిన అంటే.. రక్త దానం చేస్తే సమాజానికి ఉపయోగపడుతుందని అతిధులు అన్నారు. అనంతరం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్న మామిండ్ల సురేష్,మలికాంబ మనోవికాసం కేంద్రంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారుఈ కార్యక్రమంలో డివిజన్ పెద్దలు కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో ప్రజలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## శుభాకాంక్షలు: అమరవాది లక్ష్మీనారాయణకి ఘన విజయం




**తొలి అక్షరం/షాద్ నగర్,ఏప్రిల్ 01:** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష పదవికి కోర్టు పర్యవేక్షణలో ఈరోజు జరిగిన కౌంటింగ్‌లో అమరవాది లక్ష్మీనారాయణ గారు 6 ఓట్ల స్వల్ప ఆధిక్యంతో ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాము.నీల రవీందర్ (రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం కోశాధికారి మరియు సామాజిక కార్యకర్త)లక్ష్మీనారాయణ కి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:"న్యాయస్థానం పర్యవేక్షణలో అత్యంత పారదర్శకంగా జరిగిన ఈ ఎన్నికల్లో లక్ష్మీనారాయణ గారు గెలవడం సంతోషదాయకం. వారి నాయకత్వంలో ఆర్యవైశ్య మహాసభ మరింత బలోపేతం అవుతుందని, సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమానికి వారు కృషి చేస్తారని ఆశిస్తున్నాను. వారి పదవీ కాలం విజయవంతంగా సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను."శుభాకాంక్షలతో:నీల రవీందర్రం రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం కోశాధికారి,సామాజిక కార్యకర్త.

## గ్రామాల అభివృద్ధిపై అధికారుల దిశానిర్దేశం

- 99 రోజుల 'ప్రజాపాలన'పై స్పెషల్ ఆఫీసర్లతో సమీక్ష





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో-తొర్రూరు ప్రతినిధి(సాంబ పస్తం),ఏప్రిల్1:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల 'ప్రజాపాలన'లో భాగంగా గ్రామాలకు కేటాయించిన ప్రత్యేక అధికారులు (స్పెషల్ ఆఫీసర్లు) క్షేత్రస్థాయిలో అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని మండల అధికారులు ఆదేశించారు.బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో,తహసీల్దార్ల అధ్యక్షతన అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి అందేలా చూడాలని,గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జిపిఓలు పనిచేయాలని సూచించారు. **పథకాల అమలు:** ప్రభుత్వం కొత్తగా అమలు చేస్తున్న గ్యారంటీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం. **క్షేత్రస్థాయి పర్యవేక్షణ:** స్పెషల్ ఆఫీసర్లు క్రమం తప్పకుండా గ్రామాల్లో పర్యటించి పనులను పర్యవేక్షించడం. **ప్రజా సమస్యలు:** ప్రజాపాలన దరఖాస్తుల స్థితిగతులపై నిరంతర సమీక్ష. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నరసయ్య, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ),ఎంపీఓ,ఏఎస్ఓ, వివిధ గ్రామాలకు కేటాయించిన జీపీఓలు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా డాక్టర్ కాళీ ప్రసాద రావు



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన డాక్టర్ కాళీ ప్రసాదరావు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...నాపై పూర్తి నమ్మకం ఉంచి,భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎంపిక చేసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్. రామచంద్రరావు కు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. అలాగే నియామకానికి సహకరించిన కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి,బండి సంజయ్ కుమార్,మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు,హన్మకొండ జిల్లా ఇంచార్జి మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్,హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదవి కేవలం ఒక అలంకారం మాత్రమే కాదని,భరతమాత సేవలో నాపై ఉన్న బాధ్యతను గుర్తు చేసే ఒక గొప్ప అవకాశంగా భావిస్తున్నాను అని తెలుపుతూ ఈ నియామకంలో నాకు అండగా నిలిచిన సీనియర్ నాయకులు మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు,టి.రాజేశ్వర్ రావు,ఒంటెరు జైపాల్,వన్నాల శ్రీరాములు,మాజీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, డా. పెసరు విజయచంద్ర రెడ్డి,డా. సిరంగి సంతోష్,బిజెపి జాతీయ, రాష్ట్ర,జిల్లా నాయకత్వానికి, అలాగే పరకాల నియోజకవర్గం లోని నా కార్యకర్త సోదర,సోదరీ మనులందరికి పేరుపేరునా నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి,రాష్ట్ర నాయకత్వ మార్గదర్శకత్వంలో కార్యకర్తలను కలుపుకుంటూ పార్టీ బలోపేతానికి,రాబోయే ఎన్నికల్లో పరకాల గడ్డపై కాషాయ జెండాను రెపరెపలాడించేందుకు అహర్నిశలు శ్రమిస్తానని తెలుపుతూ ప్రోత్సహించిన పెద్దలందరికీ మరోసారి ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజా పాలన గ్రామసభలు అన్ని గ్రామాల్లో నిర్వహించాలి: ఏ. రాములు ఎంపీడీవో రామన్నపేట



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 1:** రామన్నపేట మండల వ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామపంచాయతీలో రెండు నాలుగు 2026 రోజున గ్రామపంచాయతీ కార్యక్రమంలో గ్రామసభ సమావేశం నిర్వహించాలని రామన్నపేట ఎంపీడీవో ఏ. రాములు ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఉన్న పంచాయతీ సెక్రటరీలకు జిపిఓలకు వివిధ అధికారులకు రామన్నపేట ఎంపీడీవో కార్యాలయం నందు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామన్నపేట తహసిల్దార్ లాల్ బహదూర్ శాస్త్రి ఎంపీ ఓ రాహుఫ్ అలీపంచాయతీ సెక్రటరీలు జిపిఓలు తదితరులు పాల్గొన్నారు

## గ్రామ పంచాయతీ నర్సరీని ముస్తాబు చేస్తున్న సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 01:** ఫరూక్ నగర్ మండలం, గిరాయ గుట్ట తండా గ్రామ పంచాయతీలో నీ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగముగా ఈ రోజు గ్రామ పంచాయతీ నర్సరీ లోని మొక్కలను పెంచే దిశలో గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి స్వయంగా తానే నెట్ కట్టి సిబ్బంది కార్మికులను సహకరించడం జరిగినది ఇదీ చూసిన కార్మికులు ఎంతో సంతోషించారు. సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్ ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా 24 గంటలు వైన్ షాపులు బంద్




**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 01:** శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మద్యం దుకాణాలను మూసివేయాలని పోలీస్ కమిషనర్ శ్రీ జి. సుధీర్ బాబు ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ స్టేట్ ఎక్సైజ్ యాక్ట్, 1968 లోని సెక్షన్ 20 ప్రకారం, 02.04.2026 ఉదయం 06.00 గంటల నుండి 03.04.2026 ఉదయం 06.00 గంటల వరకు కమిషనరేట్ పరిధిలోని అన్ని వైన్ షాపులు, కల్లు దుకాణాలు (టాడీ షాప్స్), బార్లు మరియు రెస్టారెంట్లలోని బార్లు మూసివేయాలని ఆదేశాలు జారీ చేయబడ్డాయి.అయితే, స్టార్ హోటళ్లు మరియు రిజిస్టర్డ్ క్లబ్‌లకు ఈ నిబంధన నుండి మినహాయింపు కల్పించబడింది. శాంతి భద్రతల పరిరక్షణతో పాటు పండుగను ప్రశాంత వాతావరణం లో నిర్వహించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ, ముబారక్ చెక్కుల పంపిణీ...





**తొలిఅక్షరం/చిన్నగూడురు ఏప్రిల్ 01 :** చిన్నగూడురు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో మండలానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామచంద్రనాయక్ మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భారం కాకుండా ఉండేందుకు తెలంగాణ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్కారు మాటలు కోటలు.. అవుతపురం బడి తిప్పలు మూటలు





- అరకొర వసతులతో విద్యార్థుల విలవిల
- అడవిని తలపిస్తున్న పాఠశాల ప్రాంగణం
- పిల్లర్లకే పరిమితమైన టాయిలెట్లు
- భద్రత లేని బడికి ప్రహరీ ఏది..?




**తొలి అక్షరం/పెద్దవంగర,ఏప్రిల్1:** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ దీటుగా తీర్చిదిద్దుతామని,యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ద్వారా విద్యా విప్లవం తెస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటిస్తున్న మాటలు క్షేత్రస్థాయిలో నీటి మూటలుగానే మిగిలిపోతున్నాయి.పెద్దవంగర మండలం అవుతపురం అప్పర్ ప్రైమరీ స్కూల్ దుస్థితే దీనికి నిలువుటద్దం. ఒకవైపు ప్రభుత్వం విద్యా సంస్కరణలంటూ ప్రచార పటాటోపం ప్రదర్శిస్తుంటే, మరోవైపు ఈ పాఠశాల మౌలిక సదుపాయాలు లేక 'సమస్యల సుడిగుండం'లో కొట్టుమిట్టాడుతోంది. **పడగవిప్పిన భయం.. అడవిలా మారిన ఆవరణ:** పాఠశాల ప్రాంగణం విద్యా నిలయంలా కాకుండా దట్టమైన అడవిని తలపిస్తోంది.గ్రౌండ్ నిండా పెరిగిన పిచ్చి మొక్కలు,ముళ్ల పొదలు విషసర్పాలకు, తేళ్లకు నిలయాలుగా మారాయి.గత విద్యా సంవత్సరంలో ఓ విద్యార్థి తేలుకాటుకు గురై ప్రాణాపాయ స్థితికి వెళ్లడం ఇక్కడి భయానక పరిస్థితికి నిదర్శనం.నేటికీ విద్యార్థులు తరగతి గది దాటి బయటకు రావాలంటే వణికిపోతున్నారు. ఆడుకోవడానికి మైదానం లేక విద్యార్థుల శారీరక వికాసం ప్రశ్నార్థకంగా మారింది. **అస్తవ్యస్తం.. అమానవీయం:** పాఠశాలలో నెలకొన్న సమస్యలు వింటే అధికారుల నిర్లక్ష్యం ఎంతలా ఉందో అర్థమవుతుంది. **ప్రధానమైన సమస్యలను పరిశీలిస్తే: టాయిలెట్లు పిల్లర్లకే పరిమితం:** గత ప్రభుత్వ హయాంలో మంజూరైన నిధులతో మొదలైన మరుగుదొడ్ల నిర్మాణం పిల్లర్ల దశలోనే ఆగిపోయింది. విద్యార్థినులు కనీస వసతి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. **వంటగది పక్కనే మరుగుదొడ్లా?:** అసలు ఏ ప్లానింగ్‌తో కట్టారో తెలియదు కానీ, భోజనం వండే వంటశాల పక్కనే టాయిలెట్ల నిర్మాణం చేపట్టడంపై గ్రామస్తులు మండిపడుతున్నారు. **ఆరుబయటే వంట:** సరైన వంట గది లేక మండుటెండలో వంటావిడలు బయటే భోజనం సిద్ధం చేయాల్సి వస్తోంది. **అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా:** పాఠశాలకు రక్షణగా ఉండాల్సిన ప్రహరీ గోడ తక్కువ ఎత్తులో ఉండటం, గేటు లేకపోవడంతో రాత్రి వేళల్లో ఇది మందుబాబులకు, అసాంఘిక శక్తులకు నిలయంగా మారింది. ఉదయం బడికి వచ్చే విద్యార్థులకు మద్యం సీసాలు, అపరిశుభ్ర వాతావరణం దర్శనమిస్తున్నాయి. దాదాపు 20 ఏళ్లుగా అసంపూర్తిగా ఉన్న భవనం శిథిలావస్థకు చేరుకున్నా పట్టించుకునే నాథుడే లేడు. **తల్లిదండ్రుల ఆవేదన:** ప్రభుత్వ బడుల్లో గొప్ప చదువు చెబుతున్నామంటున్నారు కానీ మా పిల్లల ప్రాణాలకు భద్రత ఏది? తాగడానికి నీళ్లు లేవు, వెళ్లడానికి టాయిలెట్లు లేవు. ఇలాంటి చోటుకు పిల్లలను పంపి వారి ఆరోగ్యం పాడుచేయలేం. **ప్రజాప్రతినిధులు స్పందించేనా?:** స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి అవుతపురం పాఠశాల రూపురేఖలు మార్చాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, కనీస వసతులైన ప్రహరీ గోడ, గేటు, మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేసి విద్యార్థులకు భరోసా కల్పించాలని కోరుతున్నారు.

## కమిషన్ పెంపు కోరుతూ.. చికెన్ వ్యాపారుల 'పౌల్ట్రీ' పోరు

- తొర్రూరులో నిలిచిన విక్రయాలు..మూతపడిన షాపులు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో- తొర్రూరు ప్రతినిధి(సాంబ పస్తం),ఏప్రిల్1:** పెరిగిన నిర్వహణ ఖర్చులకు అనుగుణంగా తమకు రావాల్సిన కమిషన్‌ను పెంచాలని డిమాండ్ చేస్తూ తొర్రూరు పట్టణంలోని చికెన్ వ్యాపారులు నిరసన గళం విప్పారు.రాష్ట్ర చికెన్ షాపుల సంఘం పిలుపులో భాగంగా బుధవారం పట్టణంలో సంపూర్ణ బంద్ పాటించారు. డివిజన్ కేంద్రంలోని సుమారు 30కి పైగా చికెన్ సెంటర్లు ఉదయం నుంచే షట్టర్లు దించి బంద్‌లో పాల్గొన్నాయి.దీంతో పట్టణంలో చికెన్ అమ్మకాలు పూర్తిగా నిలిచిపోయి మాంసం ప్రియులకు ఇబ్బందులు తప్పలేదు. **నిర్వహణ భారంగా మారింది:** ఈ సందర్భంగా వ్యాపార సంఘం నాయకులు మాట్లాడుతూ..దుకాణాల అద్దెలు,విద్యుత్ బిల్లులు, కార్మికుల వేతనాలు భారీగా పెరిగిన తరుణంలో ప్రస్తుతం వస్తున్న కమిషన్ ఏమాత్రం సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.తమ సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం ఆపబోమని స్పష్టం చేశారు. పెరుగుతున్న ఖర్చుల దృష్ట్యా కమిషన్ పెంచడం మా ప్రాథమిక హక్కు. ప్రభుత్వం, సంబంధిత వర్గాల నుంచి స్పష్టమైన హామీ వచ్చే వరకు మా నిరసనలు కొనసాగిస్తాం.**స్థానిక చికెన్ వ్యాపార సంఘం** స్థానిక వ్యాపారులంతా ఏకతాటిపైకి వచ్చి చేపట్టిన ఈ నిరసనకు సంఘం నాయకులు పూర్తి స్థాయిలో మద్దతు ప్రకటించారు.

## ఇంటి పన్నుపై 5శాతం రాయితీ సద్వినియోగం చేసుకోండి

- మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ విజ్ఞప్తి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో- తొర్రూరు ప్రతినిధి(సాంబ పస్తం),ఏప్రిల్1:** తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని గృహ యజమానులు తమ ఇంటి పన్నును సకాలంలో చెల్లించి ప్రభుత్వం కల్పిస్తున్న 5 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ ఒక ప్రకటనలో కోరారు. తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ (సిడిఎంఎ) జారీ చేసిన ఉత్తర్వుల (ఆర్‌ఓసీ నెం: 153823/2019-26/ఎం1) ప్రకారం, 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఏప్రిల్ 1 నుండి ఏప్రిల్ 30వ తేదీ లోపు ముందస్తుగా పన్ను చెల్లించే వారికి ఈ వెసులుబాటు కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. పట్టణంలోని మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి పనులకు ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు చెల్లించి ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.గడువు ముగిసిన తర్వాత పన్ను చెల్లిస్తే రాయితీ వర్తించదని, కావున పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

## మానవత్వానికి కేరాఫ్ అడ్రస్ 'ఇనుగుర్తి'..

**సోషల్ మీడియా సాక్షిగా చిన్నారులకు ఆర్థిక చేయూత!"**

**వాట్సాప్ గ్రూపు 'మా ఊరు ఇనుగుర్తి' మానవత్వం.. అనాథలైన పసిమొగ్గలకు కొండంత అండ!**

**జర్నలిస్ట్ ప్రభాకర్ పిలుపుతో కదిలిన ఊరు: రూ. 25 వేల ఫిక్స్‌డ్ డిపాజిట్,**

**3 క్వింటాళ్ల బియ్యం అందజేత**

**సోషల్ మీడియా అంటే కాలక్షేపం కాదు.. సాయం చేసే వేదికని నిరూపించిన యువత**

**ఎస్సై కరుణాకర్ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి బాండ్ల అందజేత:**



**తొలి అక్షరం/ఇనుగుర్తి మార్చి 1:** విధి ఆడిన వింత నాటకంలో తండ్రిని కోల్పోయి అనాథలైన ఆ పసిమొగ్గలకు ఊరంతా ఒక్కటై అండగా నిలిచింది. ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన పడాల అశోక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. ఆ చిన్నారుల కన్నీళ్లు చూసి చలించిన ప్రజా తంత్ర రిపోర్టర్ ఎలమాద్రి ప్రభాకర్, వారిని ఆదుకోవాలని సంకల్పించారు.**ఒక్క పోస్ట్.. వెల్లువెత్తిన సాయం:** ప్రభాకర్ తన ఆలోచనను 'మా ఊరు ఇనుగుర్తి' వాట్సాప్ గ్రూపులో పంచుకున్నారు. "అభం శుభం తెలియని చిన్నారులు అనాథలయ్యారు.. మన వంతు సాయం చేద్దాం" అంటూ ఆయన పెట్టిన పోస్టుకు గ్రామస్తులు, యువకులు, మిత్రులు అద్భుతంగా స్పందించారు. ఎవరికి తోచినంత వారు ఫోన్ పే చేస్తూ మానవత్వాన్ని చాటుకున్నారు. ఇలా సేకరించిన రూ. 25,000 నగదును మృతుడి కుమారులు ఇలయ రాజ్, యశ్వంత్ రాజ్ పేరు మీద పోస్టాఫీసులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయించారు. అలాగే 3 క్వింటాళ్ల బియ్యాన్ని సేకరించారు.**ఆదర్శంగా నిలిచిన సభ్యులు - ఎస్సై కరుణాకర్:** బుధవారం జరిగిన కార్యక్రమంలో ఎస్సై కరుణాకర్ చేతుల మీదుగా ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్లను, బియ్యాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. వాట్సాప్ గ్రూపులను కేవలం కాలక్షేపానికే కాకుండా, ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలకు వాడుకోవడం అభినందనీయమని కొనియాడారు. ఇనుగుర్తి వాట్సాప్ గ్రూపును ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు.**ప్రభాకర్ మాటల్లో..:** ఈ సందర్భంగా జర్నలిస్ట్ ప్రభాకర్ మాట్లాడుతూ, "ఒక సామాన్యుడు సంకల్పిస్తే ఏదైనా సాధించవచ్చని ఈ రోజు నిరూపితమైంది. పేదవారికి ఆసరాగా నిలవడంలో ఉన్న తృప్తి మరెందులోనూ లేదు. నా పిలుపును అందుకుని స్పందించిన ప్రతి సభ్యునికి ధన్యవాదాలు" అని భావోద్వేగంతో తెలిపారు.ఈ కార్యక్రమంలో దిశ సభ్యులు గుజ్జునూరి బాబురావు, పప్పుల వెంకన్న (108), ఇసంపల్లి జానీ, మంకాళి సలీం, తమ్మడపల్లి యాకుబ్, పవన్, అశోక్, సురేష్, భరత్, గుజ్జునూరి నరేష్, వినయ్, ప్రసాద్, పసునూరి జంపయ్య, గబ్బటి కుమార్, దాసరి జేమ్స్, దేవులపల్లి శ్రీకాంత్, మధు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు బడి పిల్లల కోసం దాత వెంకన్న మినీ వ్యాన్ వితరణ



**హనుమాన్ ఆలయంలో పూజలు చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే మురళీ నాయక్**

**రూ. 6.50 లక్షల సొంత నిధులతో విద్యార్థుల రవాణా కష్టాలు తీర్చిన భూక్య వెంకన్న.**

**త్వరలోనే పాఠశాలకు ప్రహరీ గోడ, అదనపు గదుల మంజూరు: ఎమ్మెల్యే హామీ.**

**దాతృత్వానికి జేజేలు.. విద్యాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారుల సమష్టి కృషి.**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఏప్రిల్ 1:** నెల్లికుదురు మండల కేంద్రంలోని పార్వతమ్మగూడెం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులపై దాత భూక్య వెంకన్న తన ఉదారతను చాటుకున్నారు. సుదూర ప్రాంతాల నుండి పాఠశాలకు వచ్చే విద్యార్థుల రాకపోకల ఇబ్బందులను తొలగించేందుకు రూ. 6.50 లక్షల వ్యయంతో మినీ వ్యాన్‌ను బహూకరించారు. బుధవారం ఈ వ్యాన్‌ను మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. భూక్య మురళీ నాయక్ స్థానిక నాయకులతో కలిసి గ్రామ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం దాతలు ముందుకు రావడం శుభపరిణామమని కొనియాడారు. **విద్యార్థుల సంఖ్య పెరగడం అభినందనీయం - ఎమ్మెల్యే మురళీ నాయక్:** "సమాజ సేవలో భూక్య వెంకన్న చూపిన చొరవ ఎందరికో ఆదర్శం. ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయి వసతులు కల్పించడమే మా లక్ష్యం. హెచ్ఎం నరేంద్ర కుమార్ పర్యవేక్షణలో విద్యార్థుల సంఖ్య క్రమంగా పెరుగుతుండటం సంతోషకరం. పాఠశాల అభివృద్ధికి యాదవ రెడ్డి మరియు విద్యాశాఖ అధికారుల అభ్యర్థన మేరకు త్వరలోనే ప్రహరీ గోడ నిర్మిస్తాం, అనంతరం అదనపు గదులను కూడా మంజూరు చేస్తాం. విద్యార్థులు ఈ రవాణా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని ఎమ్మెల్యే సూచించారు. **గ్రామాభివృద్ధిలో విద్యాభాగస్వామ్యం - సర్పంచి ఎదల్ల పూలమ్మ:** గ్రామ సర్పంచి ఎదల్ల పూలమ్మ మాట్లాడుతూ.. "హనుమాన్ ఆలయం వద్ద వ్యాన్ పూజ పూర్తి చేసుకుని ప్రారంభం కావడం శుభసూచకం. మన పాఠశాలకు దాతలు సహకరించడం గొప్ప విషయం. వ్యాన్ సౌకర్యం వల్ల చుట్టుపక్కల తండాల విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుంది. ఎమ్మెల్యే గారు పాఠశాల భవన నిర్మాణాలకు హామీ ఇవ్వడం పట్ల గ్రామస్తులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు" అని పేర్కొన్నారు. **ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం - యాదవ రెడ్డి:** కాంగ్రెస్ నాయకులు యాదవ రెడ్డి మాట్లాడుతూ.. "పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలంటే ప్రభుత్వ పాఠశాలలే ఆధారం. వెంకన్న గారు అందించిన వ్యాన్ ఆ లక్ష్యానికి ఊతమిస్తుంది. ఎమ్మెల్యే గారి చొరవతో పాఠశాల మౌలిక సదుపాయాల సమస్యలు త్వరలోనే పరిష్కారమవుతాయి. ఉపాధ్యాయులు, గ్రామస్థుల సమన్వయంతో ఈ పాఠశాలను జిల్లాలోనే ఉత్తమంగా తీర్చిదిద్దుతాం" అని అన్నారు. ఎంఈఓ రాందాస్, హెచ్ఎం హెచ్చు నరేంద్ర కుమార్, కాంగ్రెస్ మండలం, బ్లాక్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, యాదవ రెడ్డి, మహిళా నాయకురాలు హెచ్ అలివేలు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపాధ్యాయులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బైక్ కొనివ్వలేదనే మనస్తాపం... యువకుడి మృతి

## ఘటనా స్థలంలోనే ఫైర్ నమోదు చేసిన షాద్‌నగర్ పోలీసులు



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 01:** షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కిషన్ నగర్ గ్రామంలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. బైక్, మొబైల్ ఫోన్ కొనివ్వలేదనే మనస్తాపంతో ఎల్లంపల్లి పవన్ (25) అనే యువకుడు మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఘటన వివరాలు... గ్రామానికి చెందిన ఎల్లంపల్లి జంగయ్య కుమారుడు పవన్ వృత్తిరీత్యా ప్లంబర్‌గా పనిచేస్తూ కుటుంబానికి తోడ్పడేవాడు. గత కొంతకాలంగా తనకు బైక్ మరియు కొత్త మొబైల్ ఫోన్ కొనివ్వాలని ఇంట్లో కోరుతూ వచ్చాడు. అయితే కుటుంబ ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోవడంతో తల్లిదండ్రులు ఆ కోరికను నెరవేర్చలేకపోయారు. మార్చి 31 రాత్రి సుమారు 10 గంటల సమయంలో పవన్ తన తల్లి నర్సమ్మతో బైక్ కొనివ్వాలని లేదా రూ.40 వేల రూపాయలు ఇవ్వాలని కోరుతూ వాగ్వాదానికి దిగాడు. ప్రస్తుతం డబ్బులు లేవని, కొద్ది రోజులు ఆగాలని తల్లి చెప్పడంతో అతడు తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. అర్ధరాత్రి సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లిపోయాడు. **మృతదేహం లభ్యం** ఏప్రిల్ 1 ఉదయం వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గాలింపు చేపట్టారు. సాయంత్రం గ్రామ శివారులోని బండ చెరువులో పవన్ మృతదేహం తేలుతూ కనిపించడంతో విషాదం నెలకొంది. **ఘటనా స్థలంలోనే ఫైర్ నమోదు** సమాచారం అందుకున్న షాద్‌నగర్ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. కేసు నమోదు ప్రక్రియను వేగవంతం చేసేందుకు ఎస్ఐ రామచందర్, మృతుడి తండ్రి జంగయ్య నుంచి స్టేట్‌మెంట్ సేకరించి సంఘటనా స్థలంలోనే ఫైర్ నమోదు చేశారు. తన కుమారుడి మృతిపై ఎలాంటి అనుమానాలు లేవని, కోరికలు నెరవేరకపోవడంతోనే ఈ ఘటన జరిగిందని తండ్రి తెలిపారు. పోలీసులు కేసును సెక్షన్ 174 CrPC / 194 BNSS కింద నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ప్రభాకరం.. మానవత్వపు కెరటం: అక్షర యోధుడి పిలుపుతో అనాథలకు కొండంత అండ!

## కలం పట్టిన చేత్తోనే కన్నీళ్లు తుడిచిన జర్నలిస్ట్.. ప్రభాకర్ సంకల్పానికి ఫిదా అయిన ఇనుగుర్తి!

## రూ. 25 వేల ఆర్థిక భరోసా, 3 క్వింటాళ్ల బియ్యం.. వాట్సాప్ గ్రూపును సేవా వారధిగా మార్చిన వైనం!

## సమాజమే నా కుటుంబం అని నిరూపించిన ప్రభాకర్.. ఆపదలో ఉన్న చిన్నారులకు అభయహస్తం!



**తొలి అక్షరం/ఇనుగుర్తి ఏప్రిల్ 1:** మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి: సమాజంలో జరిగే తప్పులను ఎత్తిచూపడమే కాదు, కష్టాల్లో ఉన్నవారికి దారి చూపడం కూడా జర్నలిజమే అని నిరూపించారు జర్నలిస్ట్ ప్రభాకర్. తండ్రిని కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న అనాథ చిన్నారుల బాధ ప్రభాకర్ హృదయాన్ని ద్రవింపజేసింది. కేవలం వార్త రాసి వదిలేయకుండా, ఆ చిన్నారుల జీవితాల్లో వెలుగు నింపాలని ఆయన తీసుకున్న నిర్ణయం ఇనుగుర్తి గ్రామంలో ఒక మానవత్వపు విప్లవానికి దారితీసింది. **ప్రభాకర్ పిలుపు.. వెల్లువెత్తిన ఊరి మద్దతు:** 'మా ఊరు ఇనుగుర్తి' వాట్సాప్ గ్రూప్ వేదికగా ప్రభాకర్ చేసిన ఒకే ఒక్క పోస్ట్ గ్రామస్తుల మనసులను తట్టింది. ప్రభాకర్ మీద ఉన్న నమ్మకంతో, ఆయన పిలుపులోని నిజాయితీని మెచ్చిన యువత, గ్రామస్థులు పెద్ద ఎత్తున స్పందించారు. కేవలం కొద్ది సమయంలోనే రూ. 25,000 నగదు సేకరించి, ఆ చిన్నారుల భవిష్యత్తు కోసం ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయించారు. అంతేకాకుండా, ఆ ఇంట్లో ఆకలి కేకలు వినిపించకూడదని 3 క్వింటాళ్ల బియ్యాన్ని అందజేసి తమ పెద్ద మనసును చాటుకున్నారు. **జర్నలిజం అంటే కేవలం వార్త కాదు.. ఒక భరోసా:** సాధారణంగా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే జర్నలిస్టులు, తామే స్వయంగా క్షేత్రస్థాయిలోకి దిగి పరిష్కారం చూపడం అరుదు. కానీ ప్రభాకర్ తన గ్రూప్ అడ్మిన్ హోదాలో, ఒక బాధ్యతాయుతమైన పౌరుడిగా సోషల్ మీడియాను అత్యున్నతమైన సేవా సాధనంగా మార్చి చూపారు "అక్షరానికి ఉన్న శక్తి ఎంతో తెలుసు, కానీ ఆ అక్షరం ఒకరి కడుపు నింపినప్పుడు కలిగే తృప్తి వెలకట్టలేనిది. ఈ విజయం నాది కాదు, నా పిలుపును అందుకున్న ఇనుగుర్తి గ్రామస్తులది." **ప్రభాకర్, జర్నలిస్ట్ & సేవా మూర్తి** సోషల్ మీడియా అంటే కాలక్షేపం మాత్రమే కాదు, ఆపదలో ఉన్నవారిని ఆదుకునే అద్భుత ఆయుధం అని ప్రభాకర్ నిరూపించారు. ఒక జర్నలిస్టు తలచుకుంటే ఎంతటి సామాజిక మార్పు సాధ్యమో చెప్పడానికి ఇనుగుర్తిలో జరిగిన ఈ ఘటనే సజీవ సాక్ష్యం.

# వేసవి కాలంలో త్రాగు నీటి ఎద్దడి లేకుండా చూడాలి

## యుద్ధప్రాతిపదికన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

## జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీరు అందేలా చూడాలి: మంత్రి సీతక్క



**తొలి అక్షరం/ములుగు జిల్లా,ఏప్రిల్ 1:** వేసవి కాలంలో త్రాగు నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని, యుద్ధ ప్రతిపాదికన ఇందిరమ్మ నిర్మాణాలు పూర్తి చేసే విధంగా చూడాలని, జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీరు అందే విధంగా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి త్రాగు, సాగు నీటి సరఫరా, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై జిల్లా ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని, గుత్తికోయ ప్రాంతాలలో ప్రత్యేక ప్రణాళికల చేతి పంపు, ట్రాక్టర్ ట్యాంక్ ద్వారా త్రాగునీరు సరఫరా చేయాలని పేర్కొన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. యుద్ధ ప్రతిపాదికన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయ్యేలా అధికారులు చూడాలని లబ్ధిదారులతో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకొని నిర్మాణాలలో వేగం పెంచేలా చూడాలని, మంజూరు అయిన ఇండ్ల లబ్ధిదారులు ఇప్పటివరకు గ్రౌండింగ్ చేయకపోతే దానికి గల కారణాలు సేకరించి లబ్ధిదారులు మహిళ సంఘం లో ఉంటే వారికి వెంటనే లక్ష రూపాయల రుణం అదే విధంగా చూడాలని అన్నారు. జిల్లాలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని ఉద్దేశంతో మొట్టమొదటిసారిగా 200 కోట్ల రూపాయల నిధులతో గోదావరి జలాలను జిల్లాకు మళ్లించడం జరుగుతుందని స్పష్టం చేశారు. అధికారులు అప్రమత్తంగా ఉంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, గ్రామ పంచాయితీలకు మంజూరు చేసిన నిధులను నియమ నిబంధనల ప్రకారం మాత్రమే ఉపయోగించుకోవాలని ఎట్టి పరిస్థితుల్లో ప్రజాధనాన్ని వృధా కాకుండా చూసుకోవాలని సూచించారు. చిన్న అభివృద్ధి పనుల ద్వారా ప్రజలకు పెద్ద మొత్తంలో ప్రయోజనాలు చేకూరుతాయని, జిల్లా అభివృద్ధి కోసం మెరుగైన ప్రణాళికలను సిద్ధం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంధాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్డీవో వెంకటేష్, ఆర్ డబ్ల్యూ ఎస్ సి ఈ సురేష్, ఈ ఈ మాణిక్య రావు, ఇరిగేషన్ ఈ ఈ నారాయణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి ఎమ్మెల్యే హాజరు...

**తొలి అక్షరం/మానకొండూర్,ఏప్రిల్01:** మానకొండూర్ మండలం పచ్చునూరు గ్రామంలో నేలవేణి జ్యోతి - రవి దంపతులు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి బుధవారం మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల పరిషత్ అభివృద్ధి వి.వి రాజేశ్వరి,కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్రి



# ఇసుక మాఫియాపై పోలీసుల ఉక్కుపాదం నెల్లికుదురు మండలంలో అక్రమ రవాణాకు చెక్ 6 ట్రాక్టర్లు సీజ్, కేసు నమోదు

- మెరుపు దాడులతో ఇసుక దందాకు బ్రేక్
- చట్టం ముందు ఎవరూ తప్పించుకోలేరు ఎస్ఐ రమేష్ బాబు హెచ్చరిక



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఏప్రిల్ 1:** నెల్లికుదురు మండలంలో విస్తృతంగా కొనసాగుతున్న అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. విశ్వసనీయ సమాచారం మేరకు రంగంలోకి దిగిన పోలీసులు ఆకస్మికంగా దాడులు నిర్వహించి, అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఆరు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వ్యక్తులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ రమేష్ బాబు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ బాబు మాట్లాడుతూ, "ప్రభుత్వ అనుమతులు లేకుండా సహజ వనరులను దోచుకోవడం తీవ్ర నేరం. ఇసుక మాఫియాపై ఎలాంటి రాజీ ఉండదు. మండలంలో ప్రతి మూలపై నిఘా ఉంచి, అక్రమ రవాణా చేసే వారిని కఠినంగా శిక్షిస్తాం" అని ఘాటుగా హెచ్చరించారు. పోలీసుల ఈ కఠిన చర్యతో అక్రమ ఇసుక రవాణాదారుల్లో కలకలం రేగింది. ప్రజల సహకారంతో ఇలాంటి దందాలను పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి సారించినట్లు పోలీసులు తెలిపారు.

# ఖమ్మం జలవనరుల శాఖకు కొత్త దిశ

## సీఈగా అదనపు బాధ్యతలు స్వీకరించిన మంగళంపూడి వెంకటేశ్వరరావుకు ఘన స్వాగతం

## తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీజీవో) అభినందనలు



**తొలి అక్షరం/ఖమ్మం ఏప్రిల్ 1:** ఖమ్మం జిల్లా జలవనరుల శాఖ చీఫ్ ఇంజనీర్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించిన మంగళంపూడి వెంకటేశ్వరరావుకి తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీజీవో) ఖమ్మం జిల్లా యూనిట్ ఘనంగా అభినందనలు తెలిపింది. ఈ సందర్భంగా ఆయనకు బుధవారం పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో జిల్లాలో జలవనరుల అభివృద్ధికి మరింత కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. టీజీవో ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కొంగర వెంకటేశ్వరరావు, కార్యదర్శి మోదుగు వేలాద్రి మాట్లాడుతూ.. మంగళంపూడి వెంకటేశ్వరరావు అనుభవం, నైపుణ్యం జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పురోగతికి దోహదపడుతుందని అన్నారు. రైతుల సంక్షేమం, నీటి వనరుల సమర్థ వినియోగం, కొత్త ప్రాజెక్టుల రూపకల్పనలో ఆయన కీలక పాత్ర పోషిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళంపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, జిల్లాలో జలవనరుల అభివృద్ధి, ప్రజల అవసరాల తీర్చడంలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అందరూ కలిసి ఆయనకు అభినందనలు తెలుపుతూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం సానుకూల వాతావరణంలో సాగుతూ, సహోద్యోగుల మధ్య ఐక్యతను ప్రతిబింబించింది. ఈ కార్యక్రమంలో టీజీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపల్లి శేష ప్రసాద్, హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి. విజయ్ కుమార్, కార్యవర్గ సభ్యులు మేకల గోపాలకృష్ణ, మోదుగు వెంకటేశ్వర్లు, బి. హరీష్, సతీష్, భాస్కర్, డాక్టర్ బూరుగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

## వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షుడు తన్నీరు క్రిష్ణార్జునరావు




**తొలి అక్షరం/ఖమ్మం ఏప్రిల్ 1:** కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ తీసుకు వచ్చిన నాలుగు కార్మిక వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలి అని కల్లూరు లో సీఐటీయు, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షుడు తన్నీరు కృష్ణార్జునరావు మాట్లాడుతూ ఎంతోమంది కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్రం లో వున్న బీజేపీ ప్రభుత్వం పార్లమెంటులో ఎలాంటి చర్చ లేకుండా కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకు రావడం దారుణమని అన్నారు. ఎనిమిది గంటల పనిదినాలు రద్దు చేసి కార్మికులకు పన్నెండు గంటల పని చేయించేందుకు పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి కార్మికులను యజమానుల వద్ద తమ హక్కులకోసం బిక్షం ఎత్తుకొనెలా కుట్రలు చేస్తున్నారని అన్నారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు సంఘటితంగా పోరాటాలు చేయాలని తమహక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ రంగం కార్మికులు, మోర్తాల పిచ్చి రెడ్డి, షేక్ మహబూబ్, ఉప్పు నరసింహారావు, జానీ, ఖమ్మంపాటి బాలస్వామి, వేల్పుల రవి ఏసుబాబు, రాము తదితరులు పాల్గొన్నారు.

## 10న వస్తున్న లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ




తమిళ యువ హీరో ప్రదీప్ రంగనాథన్ హీరోగా, టాలెంటెడ్ డైరెక్టర్ విఘ్నేష్ శివన్ దర్శకత్వంలో తెరకెక్కిన సరికొత్త చిత్రం 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ'. ఈ సినిమాలో టాలీవుడ్ బ్యూటీ కృతి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే సెన్సార్ పనులు పూర్తి చేసుకుని సర్టిఫికెట్ అందుకున్న ఈ చిత్రం, అనేక వాయిదాల తర్వాత ఏప్రిల్ 10న తమిళంతో పాటు తెలుగులోనూ గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా తెలుగులో టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ టీజర్ విషయానికి వస్తే.. ఇది 2040వ సంవత్సరం నేపథ్యంలో సాగే ఒక ఆసక్తికరమైన ఫ్యూచరిస్టిక్ రొమాంటిక్ డ్రామాగా కనిపిస్తోంది. ప్రస్తుత కాలంలోని ఇన్‌స్టంట్ రిలేషన్ షిప్స్‌ను ఇష్టపడని హీరో(ప్రదీప్ రంగనాథన్) హీరోయిన్ (కృతి శెట్టి), పాతకాలం నాటి స్వచ్ఛమైన ప్రేమను కోరుకుంటారు. అయితే వీరి ప్రేమకథకు ఎస్. జే సూర్య ఎలా అడ్డుపడతాడు. ఎస్. జే సూర్య నడుపుతున్న 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' అనే సంస్థ ఉద్దేశ్యం ఏంటి అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. ఇందులో ప్రేమ గురించే కాకుండా 2040లో ఏం మార్పులు రాబోతున్నాయి అనే చిన్న చిన్న విషయాలను కూడా చాలా చక్కగా చూపించారు మేకర్స్. యోగి బాబు, సీమన్, గౌరీ కిషన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నఈ చిత్రాన్ని లేడీ సూపర్ స్టార్ నయనతారతో కలిసి ఎస్.ఎస్. లలిత్ కుమార్ నిర్మించారు.



## విశ్రాంతి కోసం విదేశాలకు ప్రభాస్

టాలీవుడ్ డార్లింగ్, పాన్-ఇండియా స్టార్ ప్రభాస్ వరుస షూటింగ్‌ల నుంచి చిన్న విరామం తీసుకున్నారు. ప్రభాస్ తన తదుపరి చిత్రాలపై మరింత జాగ్రత్తగా, పూర్తి ఫోకస్‌తో పని చేస్తున్నారు. ప్రస్తుతం చేతినిండా ప్రాజెక్టులతో బిజీగా ఉన్న డార్లింగ్, కొద్ది రోజులు విశ్రాంతి అవ్వడానికి వెకేషన్‌కు రెడీ అయ్యారు. నిర్విరామంగా షూటింగ్స్‌లో పాల్గొంటున్న ఈ పాన్ ఇండియా స్టార్, వేసవి సెలవుల కోసం ఇటలీకి బయలుదేరారు. తాజాగా బేగంపేట విమానాశ్రయం నుంచి ఆయన ఇటలీకి పయనమయ్యారు. అక్కడ కొద్ది రోజులు ప్రశాంతంగా గడిపిన తర్వాత మళ్లీ హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. విరామం తర్వాత ఆయన నేరుగా సెట్స్‌లోకి అడుగుపెట్టనున్నట్లు సమాచారం. ప్రస్తుతం ప్రభాస్ చేతిలో బాక్సాఫీస్‌ను షేక్ చేసే రేంజ్‌లో ఉన్న సినిమాలు ఉన్నాయి. హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఫౌజీ అందులో ఒకటి. ఈ పీరియడ్ యాక్షన్ డ్రామాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ ఏడాది చివర్లో ఈ సినిమా విడుదలయ్యే అవకాశం ఉందని సినీ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతుంది. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రభాస్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్న చిత్రం స్పిరిట్. ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. కల్కి సీక్వెల్ షూటింగ్ ప్రారంభమైనప్పటికీ, ప్రభాస్ వెకేషన్ నుంచి రాగానే కీలక షెడ్యూల్స్ ప్రారంభం కానున్నాయని టాక్. బాక్సాఫీస్ వద్ద 'రాజా సాబ్' ఫలితం ప్రభాస్ అభిమానులను కొంత నిరాశపరిచినప్పటికీ, రాబోయే సినిమాల లైనప్ చూస్తుంటే డార్లింగ్ మళ్లీ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది.

## బిజీ షెడ్యూల్ వల్లనే డ్రాగన్‌లో నటించలేకపోయా

### మళయాళ నటుడు టొవినో థామస్ వెల్లడి



టాలీవుడ్ హీరో ఎన్టీఆర్- కన్నడ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో 'డ్రాగన్' సినిమా తెరకెక్కుతోంది. ఇందులో ఓ పాత్ర కోసం మలయాళ నటుడు టొవినో థామస్‌ని చిత్ర బృందం ఎంపిక చేయనున్నట్లు ఇటీవల వార్తలొచ్చిన సంగతి తెలిసిందే. వీటిపై టొవినో స్పందించారు. తన కొత్త సినిమా 'పళ్లిచట్టంబి' ప్రమోషన్స్‌లో భాగంగా నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో క్లారిటీ ఇచ్చారు. మలయాళంలో వేరే సినిమాలు చేస్తుండటంతో.. డేట్స్ సర్దుబాటు కాక 'డ్రాగన్'లో నటించట్లేదని తెలిపారు. ' తెలుగు సినిమాల్లో నటించాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నా. మలయాళంలో వర్కింగ్ కల్చర్ టాలీవుడ్‌కు భిన్నంగా ఉంటుంది. తక్కువ సమయంలోనే షూటింగ్ పూర్తి చేస్తాం. తెలుగు చిత్రాల షూటింగ్ షెడ్యూల్స్ ఎక్కువ ఉంటాయి. పైగా ఒకేసారి రెండు/మూడు చిత్రాల్లో నటించడం నాకు ఇష్టం ఉండదు. ఒక సినిమా పూర్తయ్యాకే మరో సినిమా చేస్తుంటా. ఒకవేళ నేను టాలీవుడ్‌లో ఓ పెద్ద సినిమాలో నటిస్తే.. నేను అంగీకరించిన మూడు/నాలుగు మలయాళ చిత్రాలపై ప్రభావం పడుతుంది. అందుకే తెలుగు సినిమాల్లో నటించలేకపోతున్నా' అని వివరించారు. డిజో జోస్ ఆంటోనీ దర్శకత్వం వహించిన 'పళ్లిచట్టంబి' ఏప్రిల్ 10న తెలుగులోనూ విడుదల కానుంది.

----------------

## తెలంగాణ నేపథ్య కథతో సుకుమార్ నిర్మాణంలో సినిమా



గత కొంతకాలంగా తెలుగు సినిమాల్లో తెలంగాణ నేపథ్య కథలను తరచుగా చూస్తున్నాం. తెలంగాణ మట్టికథలు, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రధాన కథావస్తువుగా తీసుకుని దర్శకులు భావోద్వేగ కథలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. 'బలగం' ఈ కోవలోనే ఎలాంటి విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఆ చిత్రాన్ని తెలంగాణలోని ప్రతి పల్లెలో తెరలు కట్టుకుని చూస్తూ ఎమోషనల్ అయ్యారు. 'బలగం' తరువాత తెలంగాణ నేపథ్య కథలతో సినిమాలు తెరకెక్కించడానికి దర్శక, నిర్మాతలు ఆసక్తి చూపుతున్నారు. ఇక త్వరలో మరో తెలంగాణ నేపథ్య కథతో సినిమా సెట్స్ మీదకు వెళ్లడానికి సిద్ధంగా ఉంది. ప్రముఖ దర్శకుడు సుకుమార్ తన సొంత నిర్మాణ సంస్థ సుకుమార్ రైటింగ్స్ సంస్థపై చిత్రాలు నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం సుకుమార్ రైటింగ్స్ సంస్థ నాగచైతన్య హీరోగా నటిస్తున్న వృషకర్మ, రామ్‌చరణ్ 'పెద్ది' చిత్రాలకు నిర్మాణ భాగస్వామిగా ఉన్న సంగతి తెలిసిందే. తాజాగా సుకుమార్, నిర్మాత బన్నీవాస్‌లు సంయుక్తంగా ఓ చిత్రాన్ని నిర్మించడానికి ప్లాన్ చేస్తున్నారు. 'బలగం' ఫేమ్ ప్రియదర్శి హీరోగా నటించనున్న ఈ చిత్రం తెలంగాణ నేపథ్య కథతో రూపొందనుందని సమాచారం. ఈ చిత్రం ద్వారా ఓ నూతన దర్శకుడు పరిచయం కాబోతున్నాడు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు. దర్శకుడిగా స్టార్స్‌తో పాన్ ఇండియా చిత్రాలు తెరకెక్కిస్తున్న దర్శకుడు సుకుమార్, నిర్మాతగా కూడా ఇలాంటి కథలతో చిన్న సినిమాలు నిర్మించడం నిజంగా ప్రశంసనీయం.

## సక్సెస్ అయితేనే కృతిశెట్టికి కలిసొచ్చేది!



కృతి శెట్టి టాలీవుడ్ ..కోలీవుడ్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. అందం, అభినయం, ట్యాలెంట్ ఉన్నా?టాలీవుడ్ లో అవకాశాలు అందుకోవడంలో విఫలమైంది. దీంతో కోలీవుడ్ లో కూడా అదృష్టాన్నిపరీక్షించుకుంది. అక్కడా అదే పరిస్థితి. కాకపోతే? తెలుగు కంటే తమిళ్ లో మెరుగ్గా కనిపిస్తోంది. సినిమా ఫ్లాప్ అయినా మరో ఛన్స్‌లు అందుకోగల్గుతుంది. అక్కడైనా ఇలా ఎంత కాలం? దీంతో అమ్మడి కెరీర్ హిట్ కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో కృతి శెట్టి ఆశలన్నీ తాజా చిత్రం -లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ- పైనే ఉన్నాయి. విఘ్నేష్ శివన్ దర్శకత్వంలో తెరకె క్కుతోన్న ఈ సినిమాపై కోలీవుడ్‌తో పాటు టాలీవుడ్‌లోనూ మంచి అంచనాలు ఉన్నాయి

ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రం ఒక డిఫరెంట్ కాన్సెప్ట్‌తో తెరకెక్కుతోంది. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలతో మంచి బజ్ ఏర్పడింది. లేడీ సూపర్ స్టార్ నయనతార కూడా గెస్ట్ రోల్ పోషించడం సినిమాకు కీలకంగా మారింది. ప్రత్యేకించి కృతి శెట్టికి తమిళంలో పెద్ద బ్రేక్ ఇచ్చే సినిమా అవుతుందని ఎంతో ధీమాతో ఉంది. ఈ విషయంలో మేకర్స్ కూడా అంతే కాన్ఫిడెంట్ గా ఉన్నారు. -లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ- సూపర్ హిట్ అయితే కృతి గ్రాఫ్ మళ్లీ ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంది. సినిమా గనుక ఆశించిన స్థాయిలో ఆడకపోతే? కృతి శెట్టి కెరీర్ మరిన్ని ఇబ్బందుల్లో పడే ప్రమాదం ఉంది. ఇప్పటికే కొత్త కథానాయికల నుంచి పోటీ పెరగడం, పాన్-ఇండియా సినిమాల ట్రెండ్ నడుస్తుండటంతో, పాత ఫామ్‌ను అందుకోవడం అమ్మడికి సవాలుగా మారింది. తమిళంలో విజయం సాధిస్తేనే తెలుగు మేకర్స్ ఆమె వైపు మళ్లీ చూసే పరిస్థితి కనిపిస్తోంది.

## నాకు వయసుతో పాటే బైకులపై ఆసక్తి పెరుగుతూ వచ్చింది: రాజశేఖర్



సీనియర్ నటుడు డాక్టర్ రాజశేఖర్, తన భార్య జీవిత గురించి ఓ సరదా విషయాన్ని మీడియా ముందు పంచుకున్నారు. తనకు ఎంతో ఇష్టమైన బైక్‌ను, తనకు తెలియకుండానే జీవిత అమ్మేశారని ఆయన నవ్వుతూ చెప్పారు. శర్వానంద్ హీరోగా నటిస్తున్న 'బైకర్' సినిమా ప్రచార కార్యక్రమంలో భాగంగా నిన్న హైదరాబాద్‌లో జరిగిన ప్రెస్‌మీట్‌లో ఈ ఆసక్తికర సంఘటనను ఆయన వెల్లడించారు.

బైక్స్ అంటే తనకెంత ఇష్టమో వివరిస్తూ, చిన్నప్పటి నుంచి తనకు బైక్స్ అంటే చాలా ఇష్టమని, అమ్మమ్మగారింట్లో బుల్లెట్‌పై ఊరంతా తిరిగేవాడినని ఆయన గుర్తుచేసుకున్నారు. తనకు వయసుతో పాటు బైకులపై కూడా ఆసక్తి పెరుగుతూ వచ్చిందన్నారు. ఆ క్రమంలోనే శేషు సినిమా సమయంలో షూటింగ్ కోసం తాను స్వయంగా యమహా 650 బైక్‌ను కొనుగోలు చేశానని. ఆ తర్వాత కూడా దాన్నే కొన్నాళ్లు నడిపానని చెప్పారు. అయితే, నేను నడిపే విధానం చూసి జీవిత ఆందోళన చెందిందన్నారు. స్పీడ్‌గా డ్రైవ్ చేస్తున్నానని భయపడి తనకు తెలియకుండా జీవిత బైక్ అమ్మేసిందని నవ్వుతూ చెప్పారు.కాగా, ఏప్రిల్ 3న విడుదల కానున్న 'బైకర్' చిత్రంలో రాజశేఖర్ 'బుల్లెట్ సునీల్' అనే కీలక పాత్రలో నటిస్తున్నారు. భారతదేశపు మొట్టమొదటి మోటోక్రాస్ రేసింగ్ చిత్రంగా ఇది తెరకెక్కుతోంది. ఈ సినిమాతో పాటు, తాను 'మగాడు' అనే మరో చిత్రంలో నటిస్తున్నానని, అలాగే తన కుమార్తె శివానితో కలిసి ఓ సినిమాలో కనిపించనున్నట్లు రాజశేఖర్ తెలిపారు.